సాక్షి 24|7

సిద్దిపేట

బుధవారం 3-1-2018

జిల్లాలో మాంసం దుకాణాలు: దాదాపు **500**

సగటున నెలకు కొనుగోళ్లు: దాదాపు రూ. **10** కోట్లు

ఏడాదికి: దాదాపు రూ. **120** కోట్లు

ప్రతి ఆదివారం విక్రయించే మాంసం: మటన్ **7** టన్నులు, చికెన్ **9** టన్నులు, చేపలు **4** టన్నులు

జిల్లాకు మరో గౌరవం

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకం
- చిన్నకోడూరు మండల వాసికి పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్



సాక్షి, సిద్దిపేట: తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జిల్లా నాయకులకు మరో అరుదైన గౌరవం దక్కింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా ఉద్యమాన్ని ఉవ్వెత్తున కొనసాగించడంలో ముందున్న చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమిస్తూ సీఎం కేసీఆర్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. పదో తరగతి వరకు గంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివిన శ్రీనివాస్.. ఇంటర్, డిగ్రీ సిద్దిపేట - మిగతా 2లో▸

ముక్క దిగాల్సిందే..

సండే వచ్చిందంటే కొందరికి ముక్క లేనిదే ముద్దదిగదు. శుభ కార్యక్రమమైనా, ఇతర ఫంక్షన్ అయినా నాన్ వెజ్ ఉండాల్సిందే. జిల్లాలో మాంసాహార ప్రియులు ఏడాదికి సుమారు రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నారు. గత ఏడాది ఒక్క డిసెంబర్‌లోనే రూ.15 కోట్ల విలువైన మాంసాన్ని కొనుగోలు చేసినట్టు సమాచారం. దీన్నిబట్టి చూస్తే నెలకు సగటున రూ.10 కోట్లకు పైగా కొనుగోళ్లు జరుగుతున్నాయనే చెప్పాలి. అనధికారిక లెక్కల ప్రకారం గత రెండు నెలల్లో సుమారు రూ.25 కోట్ల విలువైన మాంసం అమ్ముడుపోయింది.



ఆదివారం సిద్దిపేటలోని మాంసం విక్రయ షాపుల వద్ద సందడి

- జిల్లాలో మాంసాహార ప్రియులు ఎక్కువే..
- ధరలు పెరుగుతున్నా తగ్గని డిమాండ్
- ఏటా వంద కోట్లపైగా కొనుగోళ్లు

సిద్దిపేటజోన్: జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో అనధికార లెక్కల ప్రకారం 350 మటన్ విక్రయషాపులు, 195 చికెన్ విక్రయ దుకాణాలు, 38 చేపల విక్రయ వ్యాపారులు ఉన్నట్టు సమాచారం. మొత్తంగా 500 పైచిలుకు వ్యాపారస్తులు పట్టణ ప్రాంతాల్లోనే మాంస విక్రయాలు జరుపుతున్నారు. జిల్లావ్యాప్తంగా - మిగతా 2లో▸



- కొనుగోలుకు రంగం సిద్ధం
- జిల్లావ్యాప్తంగా ఏడు కేంద్రాలు
- క్వింటాల్‌కు మద్దతు ధర రూ.5,450
- 30 వేల క్వింటాళ్ల సేకరణ లక్ష్యం
- అధికారులకు మంత్రి హరీశ్‌రావు ఆదేశాలు

కందులు రెడీ

దుబ్బాక: తీవ్ర వర్షాభావంతో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన మొక్కజొన్న పంట రైతుల చేతికి అందకుండా పోయింది. ఈక్రమంలో మొక్కజొన్న పంటలో అంతర పంటగా సాగు చేసిన కంది రైతులకు సిరులు కురిపించనుంది. రైతులు ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రానుంది. దీంతో రైతుల ఆరుగాల రెక్కల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించింది.. గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జిల్లాలో ఏడు మార్క్‌ఫెడ్ కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. ఏఎంసీ, పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోలు చేయడానికి రంగం సిద్ధం చేసింది. దళారుల చేతుల్లోకి పంట వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని భారీ నీటి పారుదల శాఖ, మార్కెటింగ్ శాఖ - మిగతా 2లో▸

ఫ్రీ వైఫై

- ప్రభుత్వ బడుల్లో ఇంటర్నెట్ సౌకర్యం
- త్వరలో ఉచిత సేవలు ప్రారంభం
- జిల్లాలో 205 పాఠశాలలు ఎంపిక

16లో

సిద్దిపేట | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

జిల్లాకు మరో గౌరవం

▶మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ కళాశాలల్లో పూర్తి చేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ, పీహెచ్‌డీ చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌కు అండగా ఉంటూ.. విద్యార్థులను సమీకరించడం, ఆందోళనలు, ఇతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. అంతేకాకుండా టీఆర్‌ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ రిజర్వుడ్ స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రయత్నించగా సాధ్యం కాలేదు. ఇదిలా ఉండగా, శ్రీనివాస్ నియామకంపై అతని అనుచరులు, కుటుంబ సభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అందరికి కృతజ్ఞతలు

నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ పదవి అప్పగించినందుకు సీఎం కేసీఆర్, రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఇతర పార్టీ పెద్దలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల ఉన్నతికి తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు.

'ప్రజా ఆరోగ్య పరిరక్షణ' జిల్లా అధ్యక్షుడిగా రమేష్



అక్కన్నపేట(హుస్నాబాద్): తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా గద్దల రమేష్‌ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ప్రజలను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలకు ఆహ్వానం

గజ్వేల్‌రూరల్: 'విభాస్' సేవా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాస్థాయి 'పోస్టల్' ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కుమారస్వామి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పోటీల్లో పాల్గొనే మహిళలు చుక్కలతో కూడిన ముగ్గులను మాత్రమే వేయాలని, ఇందులో సృజనాత్మకత, ప్రత్యేకత ఉండాలన్నారు. చుక్కలు లేని ముగ్గులు(పెయింటింగ్స్) స్వీకరించమన్నారు. చుక్కల వివరాలు, చుక్కలు, గీతలు స్పష్టంగా ఉండాలని, ఒక పేజీలో ఒక ముగ్గు మాత్రమే ఉండాలని, ముగ్గు వేసిన కాగితంపై పేరు, సెల్ నంబర్, చిరునామా తప్పనిసరిగా రాయాలని సూచించారు. ఒక్కరు ఎన్ని ముగ్గులైనా పంపించవచ్చని తెలిపారు. ఈనెల 13వ తేదీ లోగా డాక్టర్ ఎం.కుమారస్వామి, ఇంటి నంబర్ 8-161, ఆయుష్, పతంజలి ఆరోగ్య కేంద్రం, ప్రజ్ఞాపూర్‌రోడ్ గజ్వేల్, జిల్లా సిద్దిపేట-502278కు పోస్టల్ ద్వారా పంపించాలని సూచించారు. విజేతలను 15వ తేదీన ప్రకటిస్తామన్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్: 98491 15195, 90300 86087లలో సంప్రదించవచ్చు.

'భూసేకరణ'ను నిత్యం సమీక్షించాలి

కలెక్టర్‌కు సీఎస్ ఎస్పీ సింగ్ ఆదేశం



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వెంకట్రామిరెడ్డి

సిద్దిపేటటౌన్: ఇరిగేషన్ భూసేకరణ పనుల పురోగతిని నిత్యం సమీక్షించాలని కలెక్టర్లకు రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌గోయింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ-నిధులపై సీఎస్ సమీక్షించారు. ఏ యాక్ట్ ప్రకారం ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేపడుతున్నారనే విషయాలపై ఆరా తీశారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా రిజర్వాయర్లకు ఖిల్లాగా మారుతున్న నేపథ్యంలో కలెక్టర్ వెంకట్రామిరెడ్డి పనులను వివరించారు. కాన్ఫరెన్స్‌లో జేసీ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీఓలు ముత్యంరెడ్డి, విజయేందర్‌రెడ్డి, శంకర్, ఇరిగేషన్ ఎస్‌ఈ వేణు, ఈఈ ఆనంద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముక్క దిగాల్సిందే..

▶మొదటిపేజీ తరువాయి

ఉన్న గ్రామాల్లో సుమారు 300 మంది మాంసాన్ని విక్రయిస్తున్నట్టు సమాచారం. ప్రధానంగా ఆదివారం, పండుగల రోజుల్లో అత్యధికంగా విక్రయాలు జరుగుతుండగా.. మంగళ, బుధ, శుక్ర వారాల్లోనూ నామమాత్రంగా కొనుగోలు జరుగుతున్నాయి. ప్రతి ఆదివారం జిల్లా వ్యాప్తంగా 7 టన్నుల మాంసం, 9 టన్నుల చికెన్, 4 టన్నుల చేపలు అమ్ముడవుతున్నాయి. మార్కెట్‌లో ఆయా రకాల ధర ఆధారంగా కేవలం సండే రోజున జిల్లాలో రూ.65 లక్షల విలువైన మాంసం విక్రయం జరగగా, నెలలోని నాలుగు ఆదివారాల్లో మొత్తంగా రూ.260 కోట్ల మాంసం అమ్ముడుపోతోంది. వీటితో పాటు మిగతా రోజులు సరేసరి. ఈ లెక్కన జిల్లాలోని మాంసాహార ప్రియులు ప్రతి నెల సగటున రూ.9 కోట్ల విలువైన మాంసాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇలా చూస్తే ఈ లెక్క ఏటా వంద కోట్ల వరకు ఉంటోంది. ప్రతి ఆదివారం ఒక్క సిద్దిపేటలోనే 400 మేకలు, 10 టన్నుల లైవ్ బర్డు చికెన్లు అమ్ముడవుతోంది.

పండుగకు డబుల్ ధమాఖా

ప్రధానంగా శనివారం, మంగళవారం, గురువారం మినహాయిస్తే మిగతా నాలుగు వారాల్లో మాంసం విక్రయ దుకాణాల వద్ద సందడి ఉంటోంది. ఇక నెలలో పండుగలు వస్తే వ్యాపారులకు డబుల్ ధమాఖా అని చెప్పవచ్చు. ప్రధానంగా ముక్కతో ముడిపడి ఉండే పండగలైన సంక్రాంతి, దసరా, రంజాన్, బక్రీద్, నూతన సంవత్సర వేడుకలకు గిరాకీ ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు.



రెండేళ్ల క్రితం మటన్ ధర రూ.400 లోపు, చికెన్ రూ.150 లోపు ఉండగా.. ప్రస్తుతం మటన్ రూ.440, చికెన్ రూ.180 పలుకుతున్నా కొనుగోళ్లు భారీగా కొనసాగుతున్నాయి.

కందులు రెడీ



జిల్లాలో ఏడు కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో ఏడు కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదనలు ప్రభుత్వం రూపొందించింది. ఇందులో ప్రధానంగా సిద్దిపేట, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్, దుబ్బాక, బెజ్జంకి, కోహెడ మండల కేంద్రాల్లో కేంద్రాలు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్, వ్యవసాయ శాఖలు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాయి. ఆయా కేంద్రాలు ఈ నెలలో రాష్ట్ర నీటిపారుదల శాఖ, మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. కందులకు సరిపోను గన్నీ బ్యాగులను కేంద్రాలకు సరఫరా చేశారు. కొనుగోలు కేంద్రాలకు కందులతో వచ్చే రైతులకు తాగు నీటి సౌకర్యం, ఎండలను తట్టుకోవడానికి టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. మార్కెట్ కమిటీల్లో పురుషులకు, మహిళలకు వేర్వేరుగా మరుగుదొడ్లు నిర్మించారు. మరికొన్ని చోట్ల ఏర్పాట్లు చేస్తున్నారు.

▶మొదటిపేజీ తరువాయి

మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు.

72 గంటల్లోనే చెల్లింపులు

కందులు గోదాముకు చేరిన 72 గంటల్లోనే ఆన్‌లైన్ ద్వారా రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. ఈక్రమంలో దళారీ వ్యవస్థకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కేంద్రానికి కందులు తెచ్చే ముందు రైతులు తమ వెంట పాసు పుస్తకం, బ్యాంక్ ఖాతా జిరాక్స్‌తో పాటు వీఆర్వో నుంచి ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచిస్తున్నారు. మట్టి పెడ్డలు, ఇసుక, చెత్తచెదారం లేకుండా ఉత్పత్తిని కేంద్రాలకు తీసుకురావాలని అధికారులు సూచిస్తున్నారు. జిల్లాలో చిన్నకోడూరు, దుబ్బాక, సిద్దిపేట, మద్దూరు ప్రాంతాల్లో అత్యధికంగా కంది పంట సాగు చేశారు. ఇప్పటికే కొంతమంది రైతులు కంది పంట కోతలు చేపట్టగా.. మరికొందరు సరుకును మార్కెట్లకు తీసుకొచ్చేందుకు సిద్ధమయ్యారు.

క్వింటాల్‌కు ప్రభుత్వ మద్దతు ధర

కందులకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. క్వింటాల్‌కు రూ.5,450 గిట్టుబాటు ధర నిర్ణయించింది. గత ఖరీఫ్ సీజన్‌లో క్వింటాల్ కందులకు ప్రభుత్వం రూ.5,050 ధర నిర్ణయించగా.. ఈ ఏడాది అదనంగా రూ.400 పెంచింది. దళారుల చేతుల్లో మోసపోకుండా మద్దత ధరను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ప్రభుత్వం సూచిస్తోంది. ఇదిలా ఉండగా, జిల్లాలో సాగు చేసిన కంది పంటపై మార్కెట్ శాఖ భారీగా ఆశలు పెట్టుకుంది. జిల్లాలోని 7,500 మంది రైతుల నుంచి 30 వేల క్వింటాళ్ల కందులను కొనుగోలు చేయాలని అంచనా వేసింది. ఖరీఫ్ సీజన్‌లో రైతులు జిల్లాలో 21,554 వేల ఎకరాల్లో కంది పంట సాగు చేశారు. కంది పంట సాధారణ విస్తీర్ణం 13,945 ఎకరాలు కాగా ఈసారి 21,554 ఎకరాల్లో సాగు చేశారు. జిల్లాలో చిన్నకోడూరు మండలంలో అత్యధికంగా.. బెజ్జంకి మండలంలో అత్యల్పంగా సాగు చేశా

జీవితంలో విద్యార్థి దశే కీలకం

- సిద్దిపేట అదనపు సీపీ బాబురావు
- 'వేదా' పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



బాహుబలిలో కాలకేయుడి ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

కొండపాక(గజ్వేల్): నూతన సంవత్సరం పురస్కరించుకొని స్థానిక వేదా ఇంటర్నేషనల్ పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి వరకు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక సంబరాలు అంబురాన్నంటాయి. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు సీపీ బాబురావు మాట్లాడుతూ.. జీవితంలో విద్యార్థి దశే కీలకమన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించి ఇంద్రధనస్సు, నవ వసంతం, హిందు, ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళన ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. 7, 8 వత తరగతి విద్యార్థులు నిర్వహించిన బాహుబలి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులకు సాంస్కృతిక ప్రదర్శలు నేర్పించిన డ్యాన్స్ మాస్టర్లు, నిర్వాహకులను అదనపు సీపీ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ధనగర్, ప్రిన్సిపాల్ జోసెఫ్ కిరణ్, మాజీ ఎంపీపీ బొద్దుల కనుకయ్య, మేనేజర్ మాధవీలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెడ్లకు రిజర్వేషన్లు అమలు చేయాలి

సిద్దిపేటరూరల్: అగ్రవర్ణం పేరుతో ప్రభుత్వ పథకాలకు దూరం పెట్టకుండా రెడ్లకు రిజర్వేషన్లు అమలుచేయాలని రెడ్డి జనజాగృతి జిల్లా అధ్యక్షుడు డి.బాపురెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రెడ్లలో కూడా నిరుపేదలు ఉన్నారని, వారికి విద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి రిజర్వేషన్లు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఈనెల 28న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రెడ్డి జనజాగృతి సమావేశానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున కులస్థులు హాజరుకావాలని కోరారు.

అయ్యో దేవుడా..



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన సామగ్రి



బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న మ్యాడం బాలకృష్ణ



కాలిపోయిన ఇళ్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ

- రాజ్‌పేటలో ఐదిళ్లు దగ్ధం
- అర్ధరాత్రి చెలరేగిన మంటలు
- రూ. 6.28 లక్షల ఆస్తి నష్టం
- బాధితుల రోదనలతో దద్దరిల్లిన రాజ్‌పేట

హవేళిఘణాపూర్(మెదక్): అయ్యో దేవుడా.. ఇల్లంతా కాలిపోతాంది.. ఏం చెయ్యాలే.. బయటి దేశం నుంచి పంపిన పైసలు కాలిపోతున్నయి.. అనే రోదనలతో ఆ పల్లె నిద్రలేచింది. మండల పరిధిలోని రాజ్‌పేటలో సోమవారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన పిరాణి దాసుకు చెందిన పూరిల్లుకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. ఇది గమనించిన చుట్టుపక్కల వారు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించేలోపే ఇంట్లోని గ్యాస్ సిలిండర్ నుంచి గ్యాస్ లీకై ఒక్కసారిగా పేలింది. దీంతో చుట్టూ ఉన్న చిన్న జ్యోతి, పెద్ద జ్యోతి, సాయిలు, స్వామిల పూరిళ్లు సైతం అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో రూ. 6లక్షల 28వేల 290 నష్టం వాటిల్లింది. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో బంగారు, వెండి ఆభరణాలతోపాటు నగదు, వడ్లు, నిత్యావసర సరుకులు కాలిపోయాయి. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్‌ఐ శ్రీకాంత్, ఆర్‌ఐ శ్రీహరిలు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. కాగా పిరాణి దాసు(రూ. 1 లక్ష 18వేల 680), చిన్న జ్యోతి (రూ. 92 వేలు), పెద్ద జ్యోతి (రూ. 1లక్ష 36వేల 410), కర్రోల సాయిలు(రూ. లక్ష 88వేలు), కర్రోల స్వామి(రూ. 93వేల 200)లకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు తహసీల్దార్ తెలిపారు. కాగా తక్షణ సహాయం కింద ఆయన ఒక్కొక్కరికి పది కిలోల బియ్యం అందజేశారు.

ఆదుకున్న ద్వారకా చారిటబుల్ ట్రస్ట్

విషయం తెలుసుకున్న ద్వారకా చారిటబుల్ ట్రస్ట్ అధినేత మ్యాడం బాలకృష్ణ రాజ్‌పేటకు చేరుకొని బాధితులను పరామర్శించారు. ప్రమాద ఘటనపై ఆయన బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఒక్కో కుటుంబానికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను ఆయన అందజేశారు.

ఎట్లా బతకాలి సారూ..

పొట్టకూటి కోసం నా భర్త ఏడాది దేశానికి వలస వెళ్లాడు. నా భర్త పంపించిన రూపాయి రూపాయి పోగేసి ఇంట్లో దాచుకున్నా. ఒక్కసారిగా ఇల్లు మొత్తం మంటలు అంటుకున్నాయి. దాచుకున్న రూ. నాలుగు వేలు అగ్ని పాలయ్యాయి. ఇప్పుడు ఎట్లా బతకాలి సారూ..

– పిరాణి అనసూజ, రాజ్‌పేట

అనాథలుగా మారిన పిల్లలు

- అంతు చిక్కని వ్యాధితో తల్లిదండ్రుల మృతి
- అగమ్యగోచరంగా చిన్నారుల భవిష్యత్



అనాథలుగా మారిన చిన్నారులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): అంతు చిక్కని వ్యాధితో వివాహిత మరణించిన సంఘటన సోమవారం సాయంత్రం చిలప్‌చెడ్ మండలంలోని గౌతపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గౌతపూర్ గ్రామానికి చెందిన చిట్కుల అర్జున్, లక్ష్మి దంపతులు. నాలుగేళ్ల క్రితం అర్జున్ అంతు చిక్కని వ్యాధితో మృతి చెందాడు. అదే వ్యాధి లక్ష్మికి కూడా సోకింది. సోమవారం వ్యాధి కారణంగా లక్ష్మి(35) మృతి చెందడంతో వారికున్న ఇద్దరు పిల్లలు అనాథలుగా మారిన ఘటన పలువురి మనసులను కలచివేసింది. లక్ష్మికి ప్రభుత్వం రోగ నిరోధక మాత్రలు అందించినప్పటికీ, వాటిని సక్రమంగా వాడకపోవడంతో ఆరోగ్యం క్షీణించి మృత్యువుకు చేరువైంది. అలా పూర్తిగా ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం 108 వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు లక్ష్మి శరీరం వైద్యానికి సహకరించడం లేదని తెలిపారు. దీంతో ఆమెను బంధువులు వెనక్కి తీసుకువచ్చారు. పూర్తిగా ఆరోగ్యం క్షీణించిన లక్ష్మి సోమవారం మరణించింది. మృతి చెందిన దంపతులకు కుమారుడు కుమార్, కూతురు స్వాతి ఉన్నారు. తల్లిదండ్రులు మరణించడంతో చిన్నారులు అనాథలయ్యారు. ఇప్పటివరకు వారికి ఇల్లు లేదని, పూరి గుడిసెలో నివాసం ఉండేవారని గ్రామస్తులు తెలిపారు. తల్లిదండ్రులు చనిపోవడంతో పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం చిన్నారులను ఆదుకోవాలని బంధువులు కోరారు.

దౌర్జన్యం కేసులో నిందితుల రిమాండ్

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని తుర్కవడ్‌గాం గ్రామంలో పొరుగింటి మహిళపై కర్రలు, రాళ్లతో దాడి చేసిన కేసులో ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ కోరేడే రాజు తెలిపారు. గత నెల 31న గ్రామానికి చెందిన బల్పుకూరి అంజన్న, బల్పుకూరి అశోక్, బల్పుకూరి గోపాల్ తమపై దౌర్జన్యం చేస్తూ దాడికి దిగినట్లు బల్పుకూరి శాంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. నిందితులను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇంటి సామగ్రి దగ్ధం

రూ.23వేల నగదు బుగ్గిపాలు



షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయిన ఇంటిలోని వస్తువులు

హుస్నాబాద్: పట్టణంలోని ముదిరాజ్ కాలనీకి చెందిన తిరుపతి ఇంటిలో మంగళవారం షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. కుటుంబ సభ్యులు పక్క వార్డులో వారి బంధువుల ఇంటిలో జరిగిన ఓ కార్యక్రమానికి వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో ఇంటిలో షార్ట్‌సర్క్యూట్‌తో పొగలు వ్యాప్తింది పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. కాలనీ వాసులు గ్రహించి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఇంటిలోని వస్తువులు, బీరువాలోని విలువైన సామానులతోపాటుగా రూ.23వేల నగదు అగ్నికి ఆహుతయ్యాయి. అప్రమత్తమైన కాలనీవాసులు మంటల్లోనే ఉన్న గ్యాస్ సిలిండర్‌పై నీళ్లు చల్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా, వారు పంచనామా నిర్వహించారు.

కారు పల్టీకొట్టి ఐదుగురికి తీవ్ర గాయాలు

మనూరు(నారాయణఖేడ్): నాగల్ గిద్ద మండలంలోని కరస్‌గుత్తివద్ద కారు పల్టీ కొట్టడంతో ఐదుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగల్‌గిద్ద మండలం మోర్గి గ్రామానికి చెందిన యువకులు కర్నాటక నుండి నాగల్‌గిద్ద వైపు వస్తున్నారు. ఈ క్రమంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇరు వైపులా తవ్వడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. కారులో ప్రయాణిస్తున్న యువకులకు తీవ్రగాయాలవడంతో స్థానికులు కరస్‌గుత్తి పీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు. పరిస్థితులు విషమంగా ఉండడంతో నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి 108లో తరలించారు.

రోడ్డు తవ్వడంతోనే ప్రమాదం

నాగల్‌గిద్ద నుండి కరస్‌గుత్తి వరకు రూ.20కోట్లతో రోడ్డు విస్తరణ పనులను గత ఏడాది ప్రారంభించారు. అనంతరం ఆ పనులు నిలిపివేశారు. దీంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉంది.

కబళించిన కరెంట్ వైర్లు

- కుటుంబంలోని మగవారంతా ప్రమాదవశాత్తు మృత్యువాత
- నాడు భర్త, పెద్దకుమారుడి దుర్మరణం
- తాజాగా చిన్న కుమారుడి మృతి
- రూ. 4లక్షలు ఇచ్చేందుకు అంగీకరించిన విద్యుత్ అధికారులు



నర్సిములు మృతదేహం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ఆ కుటుంబ పరిస్థితి వర్ణనాతీతం. 2006లో భర్తతోపాటు పెద్ద కుమారుడు ఒకే రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆ షాక్ నుంచి కోలుకుంటున్న కుటుంబానికి మరో పెద్ద షాక్ తగిలింది. పెద్ద దిక్కుగా ఉన్న చిన్న కుమారుడిని సైతం సోమవారం విద్యుత్ తీగలు కబళించాయి. దీంతో ఆ కుటుంబంలో ఉన్న ముగ్గురు మగాళ్లు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడ్డారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన యువ రైతు కూరగాయల నర్సిములు(33) సోమవారం సాయంత్రం నిజాంపూర్ రోడ్డు వైపు బైక్‌పై వెళ్తుండగా తెగిపడిన 11కేవీ విద్యుత్ వైర్లతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. పోలీసులు మృతదేహాన్ని సదాశివపేటలోని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ గదిలో సోమవారం రాత్రి భద్రపరిచారు. దీంతో విషయం తెలుసుకున్న బంధువులు, గ్రామస్తులు మంగళవారం ఉదయమే పెద్దఎత్తున ఆస్పత్రికి వెళ్లి అక్కడి నుంచి సదాశివపేటలోని విద్యుత్ సబ్ స్టేషన్కు చేరుకున్నారు. విద్యుత్ అధికారులు ఆస్పత్రికి వస్తామని చెప్పడంతో తిరిగి వెళ్లారు. విద్యుత్ ఏడీఈ ప్రేమ్‌కుమార్, ఏఈ ప్రకాష్‌తో ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు మద్దికుంట శేఖర్, నరేష్ గౌడ్, వెంకటేశం, పెద్ద పోచన్న, విజయ్ కుమార్, నగేష్ మాజీ సర్పంచ్‌లు విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణలు చర్చలు జరిపారు. దీంతో అధికారులు రూ. 4లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు అంత్యక్రియలకు రూ. 10వేలు ఇచ్చేందుకు అంగీకరించారు. దీంతో పోలీసులు పంచనామా చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పాపం జనాబాయి

వెంకటాపూర్ గ్రామానికి చెందిన కూరగాయల జనాబాయికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు, పిల్లాపాపలతో సంతోషంగా జీవిస్తున్న ఆ కుటుంబంలో 2006 సంవత్సరం విషాదం నింపింది. సంగారెడ్డిలో ట్రాక్టర్ మరమ్మతు చేయించుకొని తండ్రీకొడుకులు ఆ వాహనంపై వస్తుండగా, జాతీయ రహదారి పెద్దాపూర్ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తండ్రీకొడుకులిద్దరూ మృతి చెందారు. దీంతో జనాబాయి భర్తను, పెద్ద కొడుకును కోల్పోయింది. ప్రస్తుతం కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న తన చిన్న కుమారుడు సైతం మృతి చెందడంతో ఆమె రోదనలు మిన్నంటాయి. మృతుడు నర్సిములుకు భార్య జ్యోతితోపాటు ఇద్దరు కుమారులు, ఒక్క కూతురు ఉన్నారు. నర్సిములు మృతితో బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రసూలాబాద్‌లో చోరీ

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని ఐనాపూర్ శివారు పల్లె రసూలాబాద్‌లో ఓ చిరు దుకాణంలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కొమురవెల్లి నుంచి ఐనాపూర్ వెళ్లేదారిలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం ఎదురుగా ఎండీ.ఇబ్రహీం దుకాణంలో తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. దుకాణం వెనుకాల రేకును కట్టర్‌తో కట్ చేసి లోనికి ప్రవేశించారు. ఆ చిరు దుకాణంలోని రూ.2800 నగదు, సిగరెట్‌ప్యాకెట్లు, కూల్‌డ్రింక్స్‌తోపాటు ఇతర చిల్లర వస్తువులను ఎత్తుకెళ్లారు. మొత్తం కలిసి సుమారు రూ.10 వేల విలువైన వస్తువులను దొంగిలించారు. కొమురవెల్లి ఎస్‌ఐ సతీష్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం
29.0°/14.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది.
దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు –ఖాళీ లేవు
రూ.50 గదులు –05 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు–20 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు
సహస్ర దీపాలంకరణ–ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–ఖాళీ లేవు
బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ సాధరణంగా ఉంది. భక్తులు స్వామి వారిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:
ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4.30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్ధన). 4.30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్ధపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7.30 నిత్యాభిషేకం. రాత్రి 8.30 గంటలలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:
ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10.30 నుంచి స్వామి వారి నిత్య కల్యాణం. రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్ధన (పవళింపు సేవ)

ఆలయంలో బుధవారం గదుల సమాచారం:
రూ.300 గదులు 72ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 26 ఖాళీగా ఉన్నాయి.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 94910 00652
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి
ఎం.పోచయ్య ఫోన్: 95537 83488





పశువులు పైలం

Padi-Panta

- పశు పోషణపై అప్రమత్తత అవసరం
- చలికాలంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలి
- పశువుల పాకలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- వైద్యాధికారుల సూచనలు పాటించాలి
- టేక్మాల్ జూనియర్ వైద్యాధికారి సతీష్

టేక్మాల్(మెదక్): చలి విజృంభిస్తుండడంతో జీవులు అల్లాడిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతుండడం.. విపరీతమైన చల్లటి గాలులతో పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వాటి ప్రాణాలకే ప్రమాదమని టేక్మాల్ జూనియర్ పశువైద్యాధికారి సతీష్‌కుమార్ తెలిపారు. చలికాలంలో పశువులను కాపాడుకునేందుకు ఆయన అందించిన సలహాలు, సూచనలు మీకోసం..

వెచ్చటి నివాసం ఏర్పాటు చేయాలి

పశువులను విపరీతమైన చలి గాలుల నుంచి కాపాడుకునేందుకు వెచ్చటి నివాసం ఏర్పాటు చేయాలి. రాత్రిపూట దూడలను షెడ్లలోనే ఉంచాలి. పాకలకు ఇరువైపులా గోనెపట్టాలను వేలాడదీయాలి. పాకలో నేలపై రాత్రిపూట గడ్డి పేరిస్తే వెచ్చగా ఉంటుంది. పాకలో వెచ్చదనాన్ని కల్పించేందుకు, ఉష్ణోగ్రతను పెంచేందుకు హీటర్స్ పెడితే బాగుంటుంది.

పశువులకు మేత

పశువులకు వేసే మేతలోనూ తగుజాగ్రత్తలు తీసుకోవాలి. ఆవుదూడలకు శరీర బరువులో 10వ వంతు పాలు, గేదె దూడలకు 15వ వంతు పాలు తాగించాలి. రెండు మాసాల దూడలకు ప్రత్యేకంగా తయారుచేసిన కాపుస్టార్టర్‌ను ధాన్యంగా ఇవ్వాలి. దూడలకు మొదటి మూడు మాసాలు పాలు తాగించాలి. దూడపుట్టిన రెండు వారాల తర్వాత పశుగ్రాసాలు, దానాల్లో మాంసకృత్తులు ఎక్కువగాఉండి పీచు పదార్థాలు తక్కువగా ఉండేలా చూసుకోవాలి. దానాతింటే దూడలు ఆరోగ్యంగా ఉండి శరీర బరువు త్వరగా పెరుగుతాయి. దూడలకు కనిజలవణాలు ఇవ్వడంతో ఆరోగ్యంగా ఉంటాయి.

ఆరోగ్య పరిరక్షణ అవసరం

పశువులు చలికాలంలో నిమోనియా వ్యాధికి గురై మృత్యువాత పడే అవకాశం ఉంది. తరచూ నట్టల నివారణ మందులు తాగించాలి. బొడ్డు వాపు, విరేచనాలు, కడుపు ఉబ్బడం వంటి వ్యాధులకు గురైతే వెంటనే చికిత్స చేయించాలి. అంటు వ్యాధులు సోకకుండా ముందుజాగ్రత్తగా గొంతు వాపు, జబ్బవాపు వ్యాధులు రాకుండా ఆరునెలల వయసులో ఆ వ్యాధుల నివారణ టీకాలు ఇప్పించాలి. సూక్ష్మజీవులు, గాలి, నీరు మలమూత్రాల ద్వారా ఒక దూడనుంచి మరొక దూడకు వ్యాధులు వ్యాపిస్తాయి కాబట్టి దూడల పాకలను ఎప్పడు శుభ్రంగా ఉంచాలి. తాగడానికి నీటిని అందుబాటులో ఉంచాలి. నీటి తొట్లను, పరిసరాలను శుభ్రంగా ఉంచితే పశువులు ఆరోగ్యంగా ఉంటాయి.



పశువుల మంద (ఫైల్), సతీష్‌కుమార్
జూనియర్ పశువైద్యాధికారి (99495 53097)

భవిష్యం



మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	138	158



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట పట్టణంలోని కార్తికేయ నగర్ కాలనీలోని సీసీరోడ్డు గుంతలమయంగా మారింది. దాని పక్కనే ఉన్న నీటి ట్యాంక్ నిండినపుడు ఆ నీరు అగుంతలోకి వచ్చి చేరుతోంది. దీంతో ఆ కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దారి వెంట వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఆ గుంతలతో ప్రమాదానికి గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు అగుంతలను పూడ్చలని కోరుతున్నాం. పంపిన వారు: అజయ్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9866553321

శిథిల ట్యాంకులతో పరేషాన్

- ఆందోళన చెందుతున్న ప్రజలు
- అలంకారప్రాయంగా వాటర్ ట్యాంకులు
- పట్టించుకోని అధికారులు

బెజ్జంకి(సిద్దిపేట):

తాగునీటి కోసం ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రమాదాలు జరుగుతాయేమోనని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని వీరాపూర్, బేగంపేట గ్రామాలల్లో ఆరు వేల లీటర్ల తాగునీటి ట్యాంకులను సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్మించారు. అప్పటి నుంచి మరమ్మతులు చేపట్టకపోవడంతో పలు చోట్ల ట్యాంకులు ధ్వంసమై నీల్లు కారుతున్నాయి. వీరాపూర్‌లో 1993లో 60వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకును నిర్మించారు. ట్యాంకు పెచ్చులుడుతుండటమే కాకుండా కింది పిల్లర్లు సైతం ధ్వంసం అయింది. కాగా గ్రామంలోని 1100 జనాభాకు ఒక్కటే ట్యాంకు ఉంది. పూర్తిగా శిథిలావస్థకు చేరిన ట్యాంకు ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయపడుతున్నారు.



బెజ్జంకిలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకు



వాటర్ ట్యాంకుపై చెట్టు



పెచ్చులూడుతున్న ట్యాంకు పిల్లర్లు

తప్పని తాగునీటి అవస్థలు..

ప్రజాప్రతినిధులకు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బేగంపేటలోని ప్రధాన రోడ్డు పక్కన ఉన్న పురాతన ట్యాంకు నుంచి నీళ్లు లీకవుతున్నాయి. వీటిని తొలగించి కొత్త ట్యాంకులను నిర్మించాలని స్థానికులు వేడుకుంటున్నారు. లక్షలు వెచ్చించి బెజ్జంకి, పోతారం గ్రామాల్లో నిర్మించిన వాటర్ ట్యాంకులు ఉపయోగంలోకి రాకపోవడంతో ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు.

కొత్త ట్యాంకు నిర్మించాలి

ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నందున మండలంలోని వీరాపూర్‌లోని శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంకును ధ్వంసం చేసి కొత్త ట్యాంకును నిర్మించాలి. ఎమ్మెల్యే , ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి వెంటనే కొత్త ట్యాంకులు నిర్మించాలి.

–రేవోజు సమత, సర్పంచ్ వీరాపూర్

ట్యాంకులను పరిశీలిస్తాం

మండలంలోని శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంకులను టెక్నికల్ అధికారులతో పరిశీలిస్తాం. సంబంధిత అధికారుల సూచనలతో ట్యాంకులను మరమ్మతులు చేస్తాం. వీరాపూర్ ట్యాంకుపైన గతంలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అధికారుల సూచన మేరకు తదుపరి చర్యలుంటాయి.

– రేణుక, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్

న్యూస్ బాక్స్

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థి

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ఆకునూరు–1 ఎంపీటీసీ ఉపఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. గడువు ముగిసే సమయానికి 9 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి వై.నర్సయ్య తెలిపారు. చివరిరోజైన మంగళవారం 5 నామినేషన్లు దాఖలైనట్లు వివరించారు. తొమ్మిది నామినేషన్లలో టీఆర్‌ఎస్– రెండు, కాంగ్రెస్– రెండు, టీడీపీ– రెండు, సీపీఎం, సీపీఐ, బీజేపీల నుంచి ఒక్కో నామినేషన్ దాఖలయ్యాయి. టీఆర్‌ఎస్ తరుపున శిగుళ్ల నర్సమ్మ, శిగుళ్ల రాజులు, కాంగ్రెస్ నుంచి తాటికొండ వేణుగోపాల్, సుంకరి శ్రీదర్‌గౌడ్‌లు, టీడీపీ నుంచి బోయిని హరికృష్ణ, కోయినేని నర్సింహులు, సీపీఎం నుంచి స్వర్గం శ్రీకాంత్, సీపీఐ నుంచి కంతుల రాజు, బీజేపీ నుంచి అవ్వల్ శ్రీనివాస్‌లు నామినేషన్ దాఖలు చేశారు.

జగన్ పాదయాత్రకు జేజేలు



ఇమ్రాన్

నంగునూరు(సిద్దిపేట): వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంకల్పయాత్రకు జనం జేజేలు పలుకుతున్నారని పార్టీ మండల కన్వీనర్ ఎండీ ఇమ్రాన్ అన్నారు. మంగళవారం నంగునూరులో విలేకరులతో మట్లాడారు. రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యమని ప్రజల్లో విశ్వాసం కలిగిందని 2019లో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

చిట్టి దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట): దళిత యువకులపై అకారణంగా దాడి చేశాడని కేవీపీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి దిష్టి బొమ్మను మంగళవారం దహనం చేసి నిరసన తెలిపారు. ఆ సంఘం మండల కార్యదర్శి తాడూరి నరేశ్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అకారణంగా దళిత యువకులపై దాడులు చేయడం సరికాదన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సనాధి భాస్కర్, దాసరి ఈశ్వర్, తాడూరి రవీందర్, రమేశ్, మహేందర్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి

సిద్దిపేటజోన్: స్వచ్ఛ సర్వేక్షణ్–2018లో సిద్దిపేట మెరుగైన ర్యాంకును సాధించడానికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు సూచించారు. మంగళవారం వారు కొమటి చెరువును సందర్శించారు. సందర్శినకు వచ్చే ప్రజలు చెత్త, చెదారాన్ని కింద వేయకుండా డస్ట్‌బిన్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం అడ్వేంచర్ పార్క్‌లో జరుగుతున్న పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఓఎస్‌డీ బాలరాజు, డీఈ లక్ష్మణ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

లోకల్ వాయిస్

సీసీ రోడ్లను నిర్మించాలి



సిద్దిపేటరూరల్: ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ రోడ్లను ధ్వంసం చేసి పైప్‌లైను వేయడం వల్ల వాహనదారులకు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. ధ్వంసం జరిగిన సీసీ రోడ్లపై మళ్లీ సీసీ వేసి మరమ్మతులు చేయాలి.

–తాడెపు శ్రీనివాస్, రాఘవాపూర్

కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ, డీఆర్వో తదితరులు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డి

సిద్దిపేటటౌన్: నూతన సంవత్సర సందర్భంగా మంగళవారం జిల్లా అధికారులు, ఇతర శాఖల సిబ్బంది పెద్ద ఎత్తున కలెక్టర్ వెంకట్రామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జేసీ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్, డీఎస్‌ఓ, డబుల్ బెడ్ రూం ఇళ్ల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఏఎస్‌ఓ వెంకటేశం, సూపరింటెండెంట్ నగేష్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీఓలు ముత్యంరెడ్డి, విజయేందర్‌రెడ్డి, శంకర్ తదితరులున్నారు.

కలెక్టర్‌కు బల్దియా పక్షాన గ్రీటింగ్స్

సిద్దిపేటజోన్: కలెక్టర్ వెంకట్రామిరెడ్డికి మంగళవారం సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లో కలిసి మున్సిపల్ పక్షాన అభినందనలు తెలియజేశారు. వారి వెంట మున్సిపల్ అధికారులు కృష్ణ, సత్యానారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, రఘు, బాలక్రిష్ణ తదితరులున్నారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

సిద్దిపేటఅర్బన్: కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని మంగళవారం రెవెన్యూ సంఘం అధ్యక్షుడు వంగం రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు కలిసి.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జిల్లా సం ఘం కోశాధికారి పి.రాజేశం, నాయకులు శ్రీనివాస్ రావు, భిక్షపతి ఉన్నారు. జిల్లా తవీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

తహసీల్దార్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

సిద్దిపేటఅర్బన్: తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ జిల్లా శాఖ–2018 డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టర్ వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. పరమేశం, కార్యదర్శి వాణిరెడ్డి, నేతలు రెహ్మాన్, రవీందర్‌రెడ్డి, అన్వర్, విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి చర్యలు

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్

సిద్దిపేట అర్బన్: తెలంగాణలో బీజేపీ కొంత బలహీనంగా ఉన్నప్పటికీ.. పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గీయ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని పొన్నాల గ్రామంలో 47 బూత్ కమిటీ సమావేశానికి హజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపి.. దేశ సమగ్రతను కాపాడేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలో వచ్చాక పాకిస్తాన్ వెనక్కి తగ్గిందన్నారు. జీఎస్టీ, నోట్ల రద్దును దేశ ప్రజలు స్వాగతించారని, ఇందుకు నిదర్శనమే గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో తమ పార్టీ అధికారంలోకి రావడమేనన్నారు. త్రిపుల్ తలాక్ రద్దు నిర్ణయంతో 8 లక్షల మంది ముస్లిం మహిళలు ఆనందంగా ఉన్నారన్నారు. మహిళలు కూడా హజ్‌యాత్రకు వెళ్లడానికి అవకాశం కల్పించామని చెప్పారు. కేంద్రం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఆడపిల్లలను చదివించుకునే అదృష్టం కలిగిందన్నారు. కార్యక్రమంలో వరంగల్ మాజీ ఎంపీ జంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు, జిల్లా అధ్యక్షుడు నరోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎద్దు యాదగిరి, నాయకులు రాంచంద్రారావు, విద్యాసాగర్, వంగ లింగారెడ్డి, దూది శ్రీకాంత్‌రెడ్డి, బి.వెంకట్, కోడూరి నరేశ్, పాపారావు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కైలాస్ విజయ్ వర్గీయ

మెగాస్టార్‌ని కలిసిన 'ఫ్యాన్స్' అధ్యక్షుడు

సిద్దిపేటఅర్బన్: మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు శివ నరేష్ మంగళవారం మెగాస్టార్ చిరంజీవిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. పుష్పగుచ్ఛం అందించారు. మెగా కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాలని నరేష్ చిరంజీవిని కోరినట్టు తెలిపారు.



చిరంజీవికి పుష్పగుచ్ఛం ఇస్తున్న శివ నరేష్

గడ్డివాము దగ్ధం

సిద్దిపేటరూరల్: గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివాములు దగ్ధం చేసిన ఘటన పుల్లూరులో చోటుచేసుకుంది. మంగళవారం మండలంలోని పుల్లూరు గ్రామంలో ఒగ్గు మురళి అనే రైతు వ్యవసాయ భూమి వద్ద ఉన్న రెండు పెద్ద గడ్డివాములను దగ్ధం చేశారు. దీంతో అక్కడే ఉన్న తోటి వ్యవసాయదారులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. హుటాహుటినా అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేశారు. అప్పటికే సగానికి పైగా గడ్డివాము కాలిపోయింది. గ్రామ రెవెన్యూ అధికారి రూ. 60వేలకు పైగా నష్టం జరిగినట్లు పంచనామా చేశారు. రైతుకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని గ్రామ సర్పంచ్ సరోజన కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చేర్యాల(సిద్దిపేట): కడవేర్గు గ్రామంలో మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 1996–97 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులంతా ఒకచోటకు చేరి.. నాటి జ్ఞాపకాలు పంచుకున్నారు. అనంతరం వారికి చదువులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అప్పుడు పాఠశాల హెచ్‌ఎంగా పనిచేసి మృతి చెందిన రామకృష్ణహరికి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కాపర్తి రాజేశం, గుజ్జుల చంద్రమౌళి, రాఘవరెడ్డి, పుష్ప, విద్యార్థులు ధనలక్ష్మి, కవిత, రాజలింగం, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కడవేర్గు పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు



పంచ్ పడితే పతకమే!

- ❖ ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో రాణిస్తున్న తెలుగుతేజం
- ❖ సూపర్ బాక్సింగ్ లీగ్‌లో ఉత్తమ ప్రతిభ
- ❖ దేశసేవ చేస్తూనే క్రీడల్లో రాణిస్తున్న జవాన్
- ❖ ఒలింపిక్స్ పతకమే లక్ష్యమంటున్న వెంకటేశ్వర్లు



సాధించిన పతకాలతో వెంకటేశ్వర్లు..

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం డొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

- తిరుమలగిరి నుంచి అశోక్

ఆర్మీలో పనిచేస్తూనే..

నల్లగొండలోని మార్కోని ఐటీఐ కళాశాలలో చదువుతున్న సమయంలోనే బాక్సింగ్ వైపు మళ్లాడు వెంకటేశ్వర్లు. అప్పట్లో వన్‌టౌన్ ఎస్ఐగా నిధులు నిర్వర్తిస్తున్న జిలానీ.. వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. చదువుకు అవసరమైన పుస్తకాలతోపాటు, బాక్సింగ్ కోచింగ్‌కు అన్ని విధాలా సాయం చేశారు. దీంతోపాటు మల్లేష్ మాస్టర్ వద్ద కోచింగ్‌తో మిషన్ ఆన్ రింగ్‌గా మారాడు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచే స్థాయికి ఎదిగాడు. రెండుసార్లు ప్రొఫెషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ చాంపియన్ అయిన అమీర్‌ఖాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు వెంకటేశ్వర్లు. రక్షణ శాఖలో జవాన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు, సెలవుల్లో బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటూ వివిధ వేదికలపై రాణిస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయికి..

- ✧ ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ బాక్సింగ్ లీగ్‌లో 57.5 కేజీల కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించాడు. సినీనటులు సునీల్‌శెట్టి, రాణాల బాహుబలి బాక్సింగ్ టీమ్‌లో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిథ్యం వహించిన ఏకైక ఆటగాడిగా గుర్తింపు పొందాడు.
- ✧ మూడుసార్లు ఆలిండియా నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. 2013లో తమిళనాడు కాట్‌పాడ్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ పొందాడు.
- ✧ వెస్ట్‌బెంగాల్ దుర్గాపూర్‌లో జరిగిన ప్రెసిడెంట్ కప్‌లో ప్రతిభ చూపాడు.



ప్రొఫెషనల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 30 వరకు బ్యాంకాక్‌లో 52 కేజీల విభాగంలో జరిగే ట్రైనింగ్ కమ్ ఫైట్‌కు అర్హత సాధించాడు వెంకటేశ్వర్లు. ఈ పోటీల్లో దేశం తరపున కేవలం ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. వెంకటేశ్వర్లు ట్రైనింగ్ కమ్ ఫైట్‌లో విజయం సాధించాలని ఆశిద్దాం.



అందని ద్రాక్ష!

“ ద్రాక్ష అధికంగా సాగయ్యే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తృతంగా పండించే వారు. అయితే కొన్నేళ్లుగా రైతులు ద్రాక్ష సాగుకు దూరంగా జరుగుతూ వస్తున్నారు.

ఐదారేళ్ల క్రితం వరకు ఇక్కడి ద్రాక్షను విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయిన ద్రాక్ష సాగు.. సంక్రాంతి తర్వాత మార్కెట్‌లోకి మహారాష్ట్ర సరుకు

గజ్వేల్ నుంచి యెన్నెళ్లి సురేందర్:

తెలంగాణలో ద్రాక్ష సాగుకు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలే ఆధారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కొంత విస్తీర్ణం సాగయ్యేది. మొత్తంగా యేటా 50వేల ఎకరాలకుపైగా తోటలు సాగులోకి వచ్చేవి. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకు ఎగుమతి చేసే సీడ్‌లెస్ థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు ఈ ప్రాంత రైతులు ప్రధానంగా సాగుచేసేవారు. విదేశాలకే కాకుండా కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ ఈ ఏడాది దిగుమతి చేసుకోవాల్సిందే.

మహారాష్ట్ర నుంచి 'ద్రాక్ష'..

మహారాష్ట్రలో జనవరి మొదటి వారం నుంచి తోటలు కోతకు వస్తుంటాయి. తెలంగాణ జిల్లాల్లో ఫిబ్రవరి చివరి వారంలో కోతకు వస్తాయి. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు సాగు చేసినా అవి గోళీల్లా గుండ్రంగా ఉంటాయి. కానీ మహారాష్ట్రలో సూపర్ సొనాక, మానిక్‌చమన్ లాంటి రకాలు చిటికన వేలు ఆకారంలో ఉండి మార్కెట్‌లో వినియోగదారుల్ని బాగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు మన ద్రాక్ష తట్టుకోలేదు.

గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

2007, 2008 సంవత్సరాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా కోట్లల్లో నష్టపోయిన రైతులు ద్రాక్ష సాగంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో అప్పట్లో 50,000 ఎకరాలకుపైగా ద్రాక్ష తోటలు సాగులోకి వస్తే... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలుపుకొని వెయ్యి ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. ద్రాక్షతోటల స్థానంలో కాస్త లాభసాటిగా ఉండే కూరగాయల సాగుపై దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత మహారాష్ట్ర సరుకు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఈ ఏడాది కిలో ధర రూ.60 వరకు పలకనుందని అంచనా.

“ ఉదాహరణకు గజ్వేల్ నియోకవర్గంలో 2008లో **1500** ఎకరాల్లో ద్రాక్ష సాగులో ఉండగా అది 2009, 2010లో **150** ఎకరాలకు తగ్గిపోయింది. 2013–14లో **40** ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తంగా చూస్తే సాగులో ఉన్నది వంద ఎకరాల్లోపే. ఇక్కడ తొమ్మిదేళ్లక్రితం మూడు వేల ఎకరాల్లో 'ద్రాక్ష' సాగైంది.

2006 వరకు ఓకే.. ఆ తర్వాతే..

ఎకరా ద్రాక్ష తోట సాగు చేయాలంటే పదేళ్ల క్రితం కూలీలు, ఎరువులు, ఫంగీసైడ్స్, ఇతర అవసరాలు కలుపుకొని రూ. రెండు లక్షల వరకు పెట్టుబడి అయ్యేది. ప్రస్తుతం ఇది రెట్టింపైంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టినా 2006 వరకు రైతులు లాభాలే గడించారు. 2007 నుంచి ద్రాక్ష తోటల సాగుకు సంబంధించి సీను ఒక్కసారిగా మారిపోయింది. ద్రాక్షతోటలు సాధారణంగా జనవరి రెండో వారం నుంచి ఏప్రిల్ నెలలో కోతకు వస్తుంటాయి. ఈ క్రమంలో 2007, 2008 సంవత్సరాల్లో సరిగ్గా కోతల సమయాల్లోనే అకాల వర్షాలు కురిశాయి. 2008లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్చి 23 నుంచి 31 వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ పరిణామం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రంలో సాగవుతున్న ద్రాక్ష తోటలకు ఫంగస్ సోకి పళ్లన్నీ విషతుల్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మహారాష్ట్రలో ప్రభుత్వం అండ..

మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ద్రాక్ష రైతులను ప్రోత్సహిస్తున్నది. కొత్తగా ద్రాక్ష సాగుకు సిద్ధమయ్యే రైతులకు బ్యాంక్ రుణం, ఫంగీసైడ్స్, ఫెస్టిసైడ్స్, ఆధునిక పరికరాలు, పందిరి అల్లడానికి వైరు, డ్రిప్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నది. ఒక వేళ రైతులు నష్టపోతే ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నది. వీటన్నింటికి తోడు రైతులకు మంచి మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తోంది.

ఆఖరి మజిలీకి సేవ

బంగళాలు, డబ్బు, నగలు ఎన్ని ఉన్నా.. తృప్తి లేని జీవితం వ్యర్థం. ఎంతసేపు సంపాదన పైనే ధ్యాస ఉన్నా.. ఈ సమాజంలో పదిమందికి సేవ చేసే భాగ్యం కొందరికే ఉంటుంది. ఎవరైనా మరణిస్తూ ఆ కుటుంబసభ్యులను తాకితే.. ఇంటికి వచ్చి స్నానం చేసే ఆచారం మన హిందూ సంప్రదాయంలో ఉంది. ఆచారాలు, కట్టుబాట్లు.. పాటించే ప్రస్తుత సమాజంలో వ్యక్తి భౌతికకాయాన్ని భద్రపరిచే శవపేటిక, అంతిమయాత్రకు వినియోగించే గరుడ వాహనంతో ప్రజలకు సేవ చేసే కోవలోనే ఇక్కడి 'భార్గవపురం సేవా సమితి' తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటోంది. దాతల సహాయంతో ఉడతాభక్తిగా పదిమందికి తొడ్పడేలా.. సమాజహితం కోసం.. పలు రకాల సేవలను అందిస్తోంది..

– హుస్నాబాద్

- సమాజసేవలో భార్గవపురం
- పేదలకు ఉచిత గరుడ సాయం
- కడసారి చూపు కోసం శీతల శవపేటిక
- కనుమ రోజు ఉత్తమ రైతులకు సన్మానం
- యేటా స్వాతంత్ర్య సమరయోధులకు పురస్కారం


గరుడ వాహనాన్ని ప్రారంభిస్తున్న మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు

ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు సూచన మేరకు హుస్నాబాద్ పట్టణంలో 'భార్గవపురం సేవాసమితి' పేరిట ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ట్రస్ట్ పదిమందికి చేదోడు వాదోడుగా ఉండాలని అభిలషించిన విద్యాసాగర్‌రావు సలహాలు, సూచనలతో 2103, సెప్టెంబర్ 14న ఈ ట్రస్ట్‌ను నెలకొల్పారు. వేలాది మంది జనాభా ఉన్న హుస్నాబాద్ లాంటి పెద్ద పట్టణంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేసేందుకు ప్రత్యేక గరుడ వాహనం లేదని గ్రహించిన గవర్నర్ విద్యాసాగర్‌రావు.. గరుడ వాహనాన్ని ట్రస్ట్‌కు వితరణ చేశారు. ఈ గరుడ వాహనాన్ని విద్యాసాగర్‌రావు అదే రోజు ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు పేద, మధ్య తరగతి ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అంతిమ సంస్కారాలకు సులువుగా గరుడ వాహనాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో


శీతల శవపేటికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

మరణించిన దాదాపు 300 మృతదేహాలను తరలించింది. పోస్ట్‌మార్టం కేంద్రానికి, ఇక్కడి నుంచి వారి గృహాలకు శవాలను తరలించి తోడ్పడుతున్నారు. ఆఖరిమజిలీలో నలుగురు వ్యక్తులు అవసరం లేకుండానే పేద వారి ఇంట్లో మరణం సంభవిస్తే శవ దహనం, ఖననం కోసం స్మశానవాటికకు మృతదేహాన్ని చేర్చేందుకు ఈ గరుడవాహన సౌకర్యాన్ని కల్పిస్తూ ఈ ట్రస్ట్ తన సేవలను విస్తరిస్తోంది. నిరుపేదలకు గరుడ వాహనం సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు.

కడసారిగా చూసే భాగ్యం...

ఉద్యోగరీత్యా, బతుకుదెరువు కోసం దూర ప్రాంతాల్లో జీవిస్తున్న వారు, తమ ఆప్తులు ఎవరైనా చనిపోతే, ఆ వ్యక్తి వచ్చేంత వరకు మృతదేహన్ని భద్రపరిచే పరిస్థితులు ఉండేవి కావు. ఎవరైనా కుటుంసభ్యులు చనిపోతే దూర ప్రాంతం, విదేశాల్లో ఉంటున్న వారు వచ్చేవరకు కడసారిగా చూసేందుకు పరిస్థితులు అనుకూలించక, భాధాతప్త హృదయంతో తల్లడిల్లిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి గట్టెక్కించేందుకు ఈ భార్గవపురం సేవాసమితి తన వంతు సేవలు అందిస్తోంది. దూరప్రాంతం నుంచి వచ్చేంత వరకు చివరిచూపు చూసే వీలు కల్పించేందుకు శీతల శవపేటికను అందుబాటులో ఉంచారు. ధనవంతులైతే ఇతర పట్టణాల నుంచి శీతల శవపేటక సౌకర్యం పొందేవారు. ఒకానొక సందర్భంలో ఎన్ని డబ్బులు వెచ్చించినా ఈ శీతల శవపేటిక లభించక ఎంతో మంది కుటుంబసభ్యులు కడసారి చూపు చూసే భాగ్యం జారవిడుచుకున్న సందర్భాలు ఉండేవి. కానీ పేదప్రజల చెంతకే ఆ సౌకర్యం కల్పిస్తున్నారు. హుస్నాబాద్ పట్టణానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్యావళి తన భర్త జ్ఞాపకార్థం ఈ శీతల శవపేటికను భార్గవపురం సేవాసమితికి వితరణ చేశారు. అప్పటినుంచి దూర ప్రాంతాల్లో ఉన్నవారెవరికైనా ఆఖరి మజిలీలో ఆప్తులను కడసారి చూసేందుకు శీతల శవపేటిక నిర్వాహణ కోసం తక్కువ రుసుముతో అందుబాటులో ఉంచి.. ట్రస్ట్ ఎంతగానో దోహదపడుతోంది.

రైతులకు ఉత్తమ అవార్డులు..

భార్గవపురం సేవాసమితి సామాజికసేవలో భాగంగా దేశానికి వెన్నుముక అయిన రైతన్నను శ్రమజీవిగా గుర్తించి వారిని మరింత ప్రోత్సహించే కార్యక్రమాలను చేపడుతోంది. వ్యవసాయంలో ఆదర్శంగా నిలుస్తూ, సాగులో మెలకువలు, నూతన పద్ధతులు పాటిస్తూ, అధిక దిగుబడి సాధించే రైతులకు ప్రతి యేటా కనుమ పండుగ సందర్భంగా ఉత్తమ అవార్డులతో పాటు సన్మానిస్తున్నారు. వ్యవసాయంలో నూతన ఒరవడిని సృష్టించి ఇతరులకు ఆదర్శంగా నిలిచే మహిళా రైతులను గుర్తించి ప్రతి యేటా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ రైతులుగా ప్రకటించి, ఉత్తమ పురస్కారాలను అందిస్తున్నారు. విద్య, ఉద్యోగ, క్రీడారంగంలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు, యువకులకు సన్మానం కార్యక్రమాలను నిర్వహిస్తూ.. వారి పట్టుదల, కృషిని సమాజానికి తెలియపరుస్తూ.. యువతకు మంచి సందేశాన్ని చేరవేయడంలో ట్రస్ట్ తమ పాత్రను పోషిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడమే కాకుండా.. మహానుభావుల జయంతి, వర్థంతి కార్యక్రమాలను నిర్వహించే వారి కృషిని సమాజానికి తెలిసేలా ఈ ట్రస్ట్ విశిష్ట సేవలను అందిస్తోంది.


ఉత్తమ రైతులను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

నాకు ఎదురైన సమస్య మరెవరికీ రాకూడదు..



నేను ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తున్నా. నాకున్న ఇద్దరు కుమారుల్లో ఒకరు డాక్టర్ మురళీకృష్ణ, మరొకరు సంతోష్ (సాఫ్ట్‌వేర్ ఇంజినీర్) విదేశాల్లో ఉంటున్నాడు. నా భర్త చంద్రమోహన్ గుండెపోటుతో మరణించాడు. విదేశాల్లో ఉన్న నా కుమారుడు తండ్రి కడసారి చూపునకు నోచుకోవాలని కోరాడు. దాంతో అప్పటివరకు మృతదేహాన్ని భద్రపర్చేందుకు ఇక్కడ శవపేటిక అందుబాటులో లేదు. దీని కోసం చాలా తిరిగాం. చివరకు బెజ్జంకి నుంచి శవపేటికను తెప్పించాం. ఎంత డబ్బు ఉంటే ఏం లాభం.. శవపేటిక కోసం అన్వేషించాం. సమయానికి శవపేటిక లభించడంతో నా కుమారుడు, తండ్రి చూపును చూసే భాగ్యం కలిగింది. మేము ఎదుర్కొన్న బాధ మరో కుటుంబానికి కలుగకూడదని నా భర్త జ్ఞాపకార్థం శవపేటికను వితరణ చేశాను.

– సంధ్యావళి, శవపేటిక దాత, హుస్నాబాద్

త్వరలో కర్మకాండ నిలయం..



హుస్నాబాద్ పట్టణంలో చాలామంది అద్దెకు ఉంటున్నారు. దురదృష్టవశాత్తు ఆ కుటుంబంలో మరణం సంభవిస్తే.. సొంత ఇంటి యాజమాని మృతుల కుటుంబాలను బయటకు పంపిన సందర్భాలు పట్టణంలో చోటుచేసుకున్నాయి. వర్షాకాలంలో కుటుంబ పెద్దలు మరణిస్తే తలదాచుకోవడానికి, కర్మకాండలు నిర్వహించుకోవడానికి నీలువ నీడ లేదు. కర్మకాండ నిలయం నిర్మాణం కోసం నగర పంచాయతీ పాలకవర్గం నివేశన స్థలం కేటాయించింది. దాతల సహాయంతో త్వరలోనే కర్మకాండ నిలయం నిర్మాణ పనులు చేపట్టి పేదప్రజలకు కర్మకాండ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు అందుబాటులోకి తెస్తాం.

– చిట్టి గోపాల్‌రెడ్డి, భార్గవపురం సేవాసమితి అధ్యక్షుడు, హుస్నాబాద్

అభాగ్యులకు సేవలు అందిస్తున్నాం..



మా ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేదలకు సేవలు అందిస్తున్నాం. గరుడవాహనం, శవాన్ని భద్రపరిచే ఫ్రీజర్ సౌకర్యం అందుబాటులో ఉంచాం. నిర్వాహణ ఖర్చుల కోసం పేద, మధ్యతరగతి ప్రజల నుంచి అతి తక్కువ రుసుముతో గరుడ వాహనం, ఫ్రీజర్ సదుపాయాన్ని కల్పిస్తున్నాం. కడు నిరుపేదలకు గరుడవాహన సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. దాతల సహకారంతో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ.. మా ట్రస్ట్ సేవలను విస్తరిస్తున్నాం.

– దొడ్డి శ్రీనివాస్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, హుస్నాబాద్


స్వాతంత్ర్య సమరయోధులను సత్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులు

హత్నూర మండలం తుర్కలఖాన్‌పూర్‌లో గణవేశ్‌లో విద్యార్థులు



విద్యార్థికి షూస్ తొడిగిస్తున్న మంత్రి హరీశ్‌రావు (ఫైల్)



- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూత
- ఇప్పటికే మధ్యాహ్న భోజనం సరఫరా
- ప్రస్తుతం 'షూ' పంపిణీలో నిమగ్నం
- గతేడాది ఆగస్టు 3న లాంఛనంగా ప్రారంభం
- 509 పాఠశాలల్లో 40 వేలకుపైగా విద్యార్థులకు అందజేత
- జిల్లాలోని 15 మండలాల్లో అమలు

అక్షయపాత్ర అమోఘం


సత్యగౌరీ చంద్రదాసు ప్రభు, అక్షయపాత్ర రాష్ట్ర చైర్మన్

హత్నూర(సంగారెడ్డి): కార్పొరేట్ విద్యాసంస్థలు యూనిఫాం, టై, బెల్టు, షూతో ఆకర్షనీయంగా ప్రచారాన్ని చేసుకుంటూ.. తమ సంస్థలను లాభాలబాట పట్టిస్తున్నాయి. ప్రభుత్వ రంగంలోని పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు లేకపోయినా.. నిరుపేదలు, దిగువ మధ్య తరగతి కుటుంబాలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపిస్తున్నాయి. సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ చిన్న చిన్న మౌలిక అంశాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తే ఆత్మన్యూన్నతా భావం నుంచి విద్యార్థులు బయటికి వచ్చి మెరుగైన ఫలితాలు సాధిస్తారని అనేక సందర్భాల్లోనూ రుజువైంది. పాఠశాలలో ఒకేరకమైన యూనిఫాం వల్ల తారతమ్యం లేకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించడానికి దోహదం చేస్తుంది. చిన్నారులకు కనీసం పాదరక్షలు కూడా లేకుండా విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు చేయూతనందించడానికి 'హరే రామ హరే కృష్ణ అక్షయపాత్ర' స్వచ్ఛంద సంస్థ స్ఫూర్తినిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న జిల్లాలోని 15 మండలాల్లోని చిన్నారులకు షూస్ పంపిణీకి ఈ ఏడాది ఆగష్టు 3న మంత్రి హరీశ్‌రావు సంగారెడ్డిలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 509 పాఠశాలల పరిధిలో 65,295 మంది విద్యార్థులకు వివిధ యాజమాన్యాల కింద అభ్యసిస్తున్నారు. ఇప్పటివరకు 40,759 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. 9,10వ తరగతి విద్యార్థుల్లో కొంతమందికి షూస్‌లో సైజుల్లో తేడాలతో పంపిణీకి కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో ఇప్పటికే డ్రాపవుట్ సంఖ్య గణనీయంగా తగ్గుతూ వస్తోంది. క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలలకు రావడంవల్ల మెరుగైన ఫలితాలు సాధించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలపట్ల తల్లిదండ్రుల ఆలోచనా దృక్పథంలోనూ మార్పులు వస్తున్నాయి. ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ప్రోత్సహించిన విధంగానే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మౌలిక సదుపాయాల్లో భాగంగా యూనిఫామ్స్‌ను అందిస్తున్నా.. షూస్ లేకపోవడంతో విద్యార్థులు కొంత ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. హరే రామ హరే కృష్ణ అక్షయపాత్ర స్వచ్ఛంద సంస్థ స్వయంగా ముందుకొచ్చి అమెరికాలోని ట్యాంగ్ అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో జిల్లాలోని విద్యార్థులకు షూస్ పంపిణీకి స్వీకారం చుట్టింది. దీంతో 80 శాతం పాఠశాలల్లోని విద్యార్థులందరికీ షూస్‌ను పంపిణీ చేయడంతో యూనిఫాం, షూస్‌తో పాఠశాలలకు వచ్చి ప్రార్థనలో పాల్గొనడంవల్ల కార్పొరేట్ విద్యాసంస్థలకు తీసిపోమన్న ఆత్మవిశ్వాసం బలపడుతోంది.

జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేసిన పాఠశాలల వివరాలు

మండలం	పాఠశాలల సంఖ్య
సంగారెడ్డి	23
కంది	28
కొండాపూర్	48
సదాశివపేట	26
మునిపల్లి	18
రాయికోడ్	42
పటాన్‌చెరు	44
అమీన్‌పూర్	20
రామచంద్రాపురం	32
జిన్నారం	41
గుమ్మడిదల	22
హత్నూర	63
పుల్‌కల్	50
అందోల్	44
వట్‌పల్లి	08

మొత్తం 509 పాఠశాలల పరిధిలో 40,759 మంది విద్యార్థులకు షూలను పంపిణీ చేశారు.

ఆత్మవిశ్వాసం పెరుగుతోంది..



చదువుకు పేదరికం అడ్డుకాకుండా ఉండాలన్నదే ఒక లక్ష్యం.. నిరుపేద విద్యార్థులు కనీసం పాదరక్షలు లేకుండా పాఠశాలకు రావడం గమనించాం. యూఎస్‌లోని స్వచ్ఛంద సంస్థతో అవగాహన కుదుర్చుకుని లక్ష మంది పాఠశాలల విద్యార్థులకు ఒకే రకమైన షూస్ పంపిణీ చేసి, వాళ్లలో ఆత్మస్థయిరాన్ని పెంపొందించి, న్యూన్నతా భావాన్ని తొలగించాలన్న లక్ష్యంతో 'హరే రామ హరే కృష్ణ అక్షయపాత్ర' పని చేస్తోంది.

– సత్యగౌరీ చంద్రదాసు ప్రభు, 'అక్షయపాత్ర' రాష్ట్ర చైర్మన్

సేవలు అభినందనీయం..



మధ్యాహ్నం భోజనంలో బలవర్ధకమైన ఆహారాన్ని అందజేస్తున్న 'అక్షయపాత్ర' స్వచ్ఛంద సంస్థ నిరుపేద విద్యార్థులకు షూస్ పంపిణీ చేయడం అభినందనీయం. మరికొన్ని సంస్థలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఇలాంటి చేయూతను అందిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తాం. సుశిక్షితులైన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే వీటిని బలోపేతం చేయవచ్చు.

– వెంకటేశ్వర్లు, ఎంఈఓ

సంతోషంగా ఉంది..



కనీసం చెప్పులు లేకుండా పాఠశాలలకు వెళ్తున్న మాలాంటి పేద విద్యార్థులకు అక్షయ పాత్ర షూస్‌ను అందించడం సంతోషంగా ఉంది. క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి జీవితంలో స్థిరపడాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకున్నాం. స్వచ్ఛంద సంస్థల ప్రోత్సాహంతో చిన్న చిన్న అవసరాలను తీర్చడంవల్ల మాలో బేద భావం లేకుండా పోయింది.

– బాబా, పదో తరగతి విద్యార్థి, హత్నూర

రోజూ షూస్‌తో వస్తా..



మా స్నేహితులు కొంత మంది మంచి మంచి చెప్పులు.. షూస్‌తో పాఠశాలలకు వస్తే కనీసం నాకు చెప్పులు కూడా ఉండేవి కావు. అలాంటిది అక్షయపాత్ర వారు షూస్ పంపిణీ చేయడం వల్ల నా కోరిక తీరింది.

– మహేశ్, నాలుగో తరగతి విద్యార్థి, హత్నూర

ఎస్టీఓ ఆఫీసుకు తాళం

- 16 నెలలుగా అద్దె ఇవ్వలేదని ఆవేదన
- అద్దె పెంచాలని యజమాని డిమాండ్
- మరో ప్రైవేటు భవనానికి అద్దె ఎక్కువ.. తనకు తక్కువ ఇవ్వడం పట్ల నిరసన


ఎస్టీఓ ఆఫీసుకు తాళం వేస్తున్న భవన యజమాని ఎక్బాల్ అలీ జాఫర్


ఆఫీసుకు భవన యజమాని తాళం వేయడంతో ఆఫీసు కింది అంతస్తులోని భవనం గేటు వద్ద వేచి ఉన్న కార్యాలయ సిబ్బంది

నర్సాపూర్: నర్సాపూర్‌లోని ఎస్టీఓ కార్యాలయానికి భవన యజమాని ఎక్బాల్ అలీ జాఫర్ మంగళవారం ఉదయం తాళం వేశారు. అద్దె బకాయిలు ఇవ్వాలని, అద్దె పెంచాలన్న డిమాండ్‌తో ఆయన తాళం వేశారు. కాగా కార్యాలయ సిబ్బంది వచ్చేసరికి ఆఫీసుకు వారు వేసిన తాళంతోపాటు మరో తాళం ఉండడంతో ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ కొండల్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ చంద్రయ్య, అటెండర్ బేగ్, డాటా ఎంట్రీ ఆపరేటర్ సమత సుమారు అరగంట సేపు ఆఫీసు బయటే వేచి ఉన్నారు. కాగా ఎస్టీఓ నర్సింహాచారి వచ్చి ఇంటి యజమానికి నచ్చజెప్పడంతో అతను తాళం తీయగా ఎస్టీఓతోపాటు సిబ్బంది కార్యాలయంలోకి వెళ్లారు. వివరాలిలా ఉన్నాయి. నర్సాపూర్‌లోని ఎస్టీఓ కార్యాలయం తన ఇంట్లో కొనసాగుతుందని, 16 నెలలుగా అధికారులు అద్దె ఇవ్వలేదని, ఇంటి యజమాని ఎక్బాల్ అలీ జాఫర్ చెప్పారు. కార్యాలయం ఏర్పాటు సమయంలో చదరపు ఫీటుకు మూడు రూపాయల వంతున నెలకు మూడు వేల రూపాయల అద్దె ఇస్తామని చెప్పారని, 16 నెలలుగా అద్దె చెల్లించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా పట్టణంలో కొనసాగుతున్న మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల సైతం అద్దె భవనంలో కొనసాగుతుందని, మైనారిటీ శాఖ అధికారులు అద్దెను చదరపు ఫీటుకు ఆరు రూపాయలుగా చెల్లిస్తున్నారని ఆయన పేర్కొంటూ తనకు అద్దెను ఎందుకు తక్కువ చెల్లిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మైనారిటీ గురుకుల పాఠశాల, ఎస్టీఓ ఆఫీసులు రెండు ప్రభుత్వానివే అయినపుడు తనకు ఎందుకు అద్దె తక్కువ చెల్లిస్తారని ఆయన ప్రశ్నిస్తూ.. తనకు అద్దె పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా తనకు అద్దె ఇవ్వకపోతే నోటీసులు పంపినా సంబంధిత అధికారులు స్పందించలేదని, అద్దె చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. కాగా తాను ఆఫీసుకు తాళం వేయగా.. ఎస్టీఓ నర్సింహాచారి వచ్చి జనవరి నెలాఖరు వరకు అద్దె పూర్తిగా చెల్లించడంతోపాటు అద్దె పెంచేందుకు హైదరాబాద్‌లోని ట్రెజరీ డైరెక్టర్ వద్దకు తనను తీసుకుపోతానని హామీ ఇచ్చినందున తాళం తీసినట్లు ఎక్బాల్ అలీ జాఫర్ చెప్పారు. అద్దె పెంచాలని, 16 నెలల అద్దె చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎస్టీఓ వివరణ..

ఆఫీసు భవనం అద్దె 16 నెలలుగా ఇవ్వని మాట వాస్తవమేనని ఎస్టీఓ నర్సింహాచారి చెప్పారు. కాగా ఇటీవల మూడు నెలల అద్దె వచ్చిందని ఫ్రీజింగ్ ఉండడంతో చెక్కు క్లియర్ చేయలేకపోయామన్నారు. చెక్కు వచ్చిన విషయం యజమాని ఎక్బాల్ అలీ జాఫర్‌కు చెప్పానన్నారు. కాగా తాను అద్దెను నిర్ణయించలేనన్నారు. యజమాని అద్దె పెంచాలని డిమాండ్ చేస్తున్నందున తమ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతానన్నారు.

'జీఎంఆర్' నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు

- రహదారికిరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలి
- 8వ తేదీలోగా జీఎంఆర్ సంస్థ స్పందించాలి
- లేకుంటే టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు
- హెచ్చరించిన టీఆర్ఎస్ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

తూప్రాన్: జీఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ రహదారి–44కి ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని టీఆర్ఎస్ జిల్లా నాయకులు బొంది రాఘవేంద్రగౌడ్ ఆరోపించారు. తూప్రాన్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రహదారిపై నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇందుకు రహదారిని ఏర్పాటు చేసిన జీఎంఆర్ సంస్థ నిర్లక్ష్య వైఖరే ప్రధాన కారణమన్నారు. ఇదిలా ఉంటే తూప్రాన్ డివిజన్ పరిధిలోని నాగులపల్లి చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదాల బారినపడి అనేకమంది మృత్యువాత పడుతున్న నేపథ్యంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి కేంద్రంతో చర్చించి రహదారిపై వంతెన నిర్మాణం కోసం రూ.33 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. కానీ జీఎంఆర్ సంస్థ నిధులు మంజూరు అయిన పనులు ప్రారంభించకపోవడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జీఎంఆర్ సంస్థ నిర్వాహకులు ఈ నెల 8వ తేదీలోగా స్పందించకుంటే టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ మామిడి వెంకటేశ్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, దేవత రమేశ్‌గుప్తా, సతీష్‌చారి, బుడ్డ అంజి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు నర్సాపూర్ విద్యార్థి ఎంపిక


జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థితో పాఠశాల హెచ్ఎం, పీఈటీ

నర్సాపూర్: మండలంలోని బ్రాహ్మణపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తుగౌండ చెప్పారు. గత నెల 16, 17 తేదీల్లో జరిగిన ఎంపిక కోసం నిర్వహించిన పోటీల్లో అరుణ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ఆయన చెప్పారు. కాగా జనవరి నెలలో హైదరాబాద్‌లో జాతీయ స్థాయి పోటీలు జరుగనున్నాయని ఆయన చెప్పారు. కాగా జాతీయ పోటీలకు ఎంపికైయిన అరుణ్‌ను హెడ్మాష్టరు సత్తుగౌండ, పీఈటీ శేఖర్ అభినందించారు.

కాళ్లకల్ దత్తాత్రేయ ఆలయంలో అన్నదానం


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామంలో ఆనందగిరి మహరాజ్ భక్త బృందం ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ యశ్వంత్‌రావు మాట్లాడుతూ.. ఆనందగిరి మహరాజ్ ఆశ్రమాన్ని సందర్శించి ఆయన నామస్మరణ చేస్తే సకల సమస్యలు దూరమవుతాయని, జీవితంలో ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రతి పౌర్ణమి రోజున ఈ అన్నదాన కార్యక్రమాన్ని భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు భిక్షపతి సహకారంతో కార్యాక్రమాన్ని ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని యశ్వంత్‌రావు ప్రారంభించారు. అంతకుముందు పౌర్ణమి సందర్భంగా భక్తులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వీరబోయిన గోపాల్, పురం గిరిధర్, కనిగిరి కృష్ణ, శ్యాం, ప్రభాకర్‌గుప్తా, నాగేష్, సుదర్శన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు..

స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తు చేయండి

మెదక్‌జోన్: బీసీ విద్యార్థులకు సంబంధించి 2017–2018 సంవత్సరానికి గాను 9,10వ తరగతుల విద్యార్థుల తరపున స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు చేయాలని బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇందుకు సంబంధించి దరఖాస్తు ఫారాలను జనవరి 12వ తేదీలోగా అందించాలన్నారు. ముందుగా దరఖాస్తులు చేసిన వారికి మాత్రమే ముందుగా విడుదల అవుతాయని ఆయన చెప్పారు. ఇందుకు ఆధార్ కార్డు, రేషన్, కుల, ఆదాయ, విద్యార్థి బ్యాంకు అకౌంట్ జిరాక్స్ కాపీలను జతచేసి తన కార్యాలయంలో అందించాలని కోరారు.

మధ్యాహ్న భోజన బియ్యం నేరుగా పాఠశాలలకే..

రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్

పాపన్నపేట(మెదక్): మధ్యాహ్న భోజన బియ్యం నేరుగా పాఠశాలలకే సరఫరా అవుతాయని మెదక్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పటి నుంచి రేషన్ బియ్యం నేరుగా పాఠశాలలకే తీసుకెళ్లాలనే ఆదేశాలు ఉన్నట్లు చెప్పారు. అయితే ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి వచ్చే మధ్యాహ్న భోజన బియ్యం స్కూల్ వేళల్లో పాఠశాలలకు రాకపోవడంతో, రేషన్ డీలర్ల వద్ద బియ్యం వేసి వెళ్తున్నారని చెప్పారు. పాఠశాల బియ్యం తక్కువ రావడం గాని, బియ్యం మార్పిడిలో గానీ రేషన్ డీలర్లకు సంబంధం లేదన్నారు.

ఉపాధ్యాయులు లేక పాఠశాలకు తాళం


తాళం వేసి ఉన్న పాఠశాల.. ఆరు బయటే నిలుచున్న విద్యార్థులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చండూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని గుజిరి తండాలో ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు ఎవరూ లేకపోవడంతో ఆగ్రహించిన స్థానిక సర్పంచ్ భర్త విద్యార్థులను ఇంటికి పంపించి పాఠశాలకు తాళం వేశారు. సోమవారం జరిగిన ఈ ఘటనలో సర్పంచ్ భర్త రాజు మాట్లాడుతూ.. గుజిరి తండాలోని పాఠశాల కేవలం విద్యావలంటీర్‌తో మాత్రమే నడిచేదనీ, 32 విద్యార్థులకు ఒకే విద్యావలంటీర్ ఎలా సరిపోతుందన్నారు. ఆమె కూడా ప్రస్తుతం టీఆర్టీ కోచింగ్‌కు వెళ్లడంతో నెలరోజులుగా పాఠశాలకు ఏ ఉపాధ్యాయుడు వస్తున్నారో..? అర్థం కావడం లేదన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రార్థన చేయడమే మానేశారని, ఉపాధ్యాయులు సరిగ్గా రాకపోవడంతో విద్యార్థులు క్రమక్రమంగా పాఠశాలకు రావడం మానేస్తున్నారని, ఉపాధ్యాయులు తమ హక్కుల కోసం పోరాడుతున్నారే తప్ప.. విద్యార్థుల పరిస్థితి గాలికి వదిలేయడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు.

వంజరి సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఉమ్మడి జిల్లా వంజరి సంఘం అధ్యక్షుడు వెంకటేశం


మాట్లాడుతున్న వెంకటేశం

రామాయంపేట(మెదక్): వంజరి సంఘం సభ్యులను ఎస్టీ జాబితాలో చేర్చడంతోపాటు సంఘం సంక్షేమం కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని వంజరి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేశం కోరారు. ఆయన సంఘం జిల్లా ప్రతినిధి నవాత్ మల్లేశంతో కలిసి మంగళవారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడుతూ.. వంజరి సంఘం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వ ఆదరణ కరువై వంజరులు తీవ్ర ఇబ్బందులపాలయ్యారని ఆయన పేర్కొన్నారు. వంజరి సంఘం సభ్యుల సమస్యల విషయమై గతంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సానుకూలంగా స్పందించారని వెంకటేశం పేర్కొన్నారు. బుధవారం సంఘం క్యాలెండర్‌ను రామాయంపేటలో ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు సాంగని సుధాకర్, ప్రభాకర్, హరికిషన్ పాల్గొన్నారు.

తీరని వెతలు

- బాలారిష్టాలు దాటని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల
- నిధులున్నా పూర్తికాని పనులు
- వసతిగృహం లేక విద్యార్థుల తిప్పలు
- కాలేజీకి వెళ్లేందుకు రోజూ 6 కి.మీలు నడవాల్సిందే


కాలేజీ నుంచి నడిచి వెళ్తున్న విద్యార్థులు


ల్యాబ్ టేబుళ్లు ఇలా వేశారు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్‌కు పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేస్తూ 2015–16లో భవనాల నిర్మాణానికి ఆర్ఐడీఎఫ్–11 నిధుల కింద రూ. 8కోట్ల నిధులు మంజూరు చేసింది. సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల మూడేళ్లుగా కళాశాల భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. 2017–18 విద్యా సంవత్సరానికి స్థానిక ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అనుమతులు తీసుకువచ్చారు. ఇప్పుడు ఈఈఈ, సివిల్ బ్రాంచిలకు అనుమతులు రావడంతో కౌన్సెలింగ్ ద్వారా 120 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. 2017 జులై 18న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రి హరీష్‌రావు కళాశాలను ప్రారంభించారు..

విద్యార్థులకు తప్పని సమస్యలు..

పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులను సమస్యలు వెంటాడుతున్నాయి. భవన నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం వల్ల విద్యా బోధనకు ఆటంకాలు ఎదురవుతున్నాయని లెక్చరర్లు అభిప్రాయపడుతున్నారు. పూర్తి స్థాయిలో భవనాన్ని అప్పగించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ ఇబ్బందిగానే మారింది. కళాశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం కల్పించాల్సి ఉంది. కళాశాల ప్రహరీ నిర్మించేందుకు ప్రభుత్వం రూ.36లక్షలు మంజూరు చేసినా నేటి వరకు పనులు ప్రారంభించడం లేదు. ప్రహరీ లేక రాత్రి వేళల్లో అసాంఘీక శక్తులకు కళాశాల ఆవరణ అడ్డాగా మారుతోంది. మొదటి అంతస్తు గదుల పనులు పూర్తి కాకపోవడంతో ల్యాబ్‌లో వేయాల్సిన టేబుళ్లు కళాశాల ద్వారం వద్దనే పడేశారు.

వసతి గృహం లేక.. బస్సు సౌకర్యం కరువై..

కళాశాలకు వసతిగృహం లేకపోవడం వల్ల ఇతర జిల్లాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ వసతిగృహాల్లో ఉండాలంటే ఒకరికి నెలకు రూ. 3వేల చొప్పున ఏడాదికి రూ. 30వేల ఖర్చు అవుతోంది. కొంత మంది విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో ఉండలేక పెద్దపెల్లి, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల నుంచి బస్సు ప్రయాణం చేస్తున్నారు. విద్యార్థులు నిత్యం 6 కి.మీల దూరం నడిస్తే తప్ప చదువుకోలేని పరిస్థితి ఉంది. చదువుల కోసం విద్యార్థులు నిత్యం పాదయాత్ర చేయలేక రోడ్డున పోయే వాహనదారులను లిఫ్ట్ అడిగి కాలేజీకి చేరుకుంటున్నారు. బాలికలు మాత్రం నిత్యం 6 కి.మీల దూరం కాళ్లకు పని చెబుతేనే కళాశాలకు చేరుకుంటారు. బస్సు సౌకర్యం కల్పిస్తామని మాట ఇచ్చిన నాయకులు ఇప్పటికీ కల్పించకపోవడంతో విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా మంత్రి స్పందించి కళాశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

భవనం అప్పగిస్తే చర్యలు తీసుకుంటాం



కళాశాల ప్రారంభించి ఆరు నెలలు గడిచినా మాకు ఇప్పటి వరకు భవనం పనులు పూర్తి చేసి అప్పగించలేదు. మేం కళాశాలకు తాళం వేసుకొని వెళితే పనులు చేసేవారు వచ్చి దాన్ని తీస్తున్నారు. సీసీ కెమెరాలు అమర్చాల్సి ఉంది. భవనం పూర్తి స్థాయిలో పనులు చేసి మాకు అప్పగిస్తే భద్రత ఏర్పాట్లు, పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతలు తీసుకోవచ్చు.

– కృష్ణ, ప్రిన్సిపాల్

దళితులపై దాడి చేసినవారిని అరెస్ట్ చేయాలి

కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నర్సింలు


మాట్లాడుతున్న గాలెంక నర్సింలు

గజ్వేల్‌రూరల్: దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గాలెంక నర్సింలు డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులైన కొండపాక మాజీ ఉప సర్పంచ్ శ్రీను, వెలికట్ట గ్రామానికి చెందిన సంపత్‌లను డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి దూషించడమేగాకుండా తన అనుచరులతో దాడి చేయించడం విచారకరమన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ శివకుమార్, మండల అధ్యక్షుడు సత్తయ్య, కన్వీనర్ భరత్, నాయకులు యాదగిరి, పోచయ్య, దుర్గి రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దాడిచేసిన వారిని శిక్షించాలి

చేర్యాల(సిద్దిపేట): కొండపాక మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో దళిత యువకులు సంపత్‌కుమార్, శ్రీనివాస్‌లపై దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాలతో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారే దళితులపై దాడికి పాల్పడడం సరికాదన్నారు. దళితులపై దాడికి పాల్పడిన, కారణమైన ప్రజా ప్రతినిధులను వెంటనే పదవుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమలాపురం కిష్టయ్య, ఐలయ్య, కిషన్, కనకయ్య, శ్రీనివాస్, నర్సింహ్మ పాల్గొన్నారు.

నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లు సరికాదు

ఐఎంఏ సిద్దిపేట అసోసియేషన్


కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న డాక్టర్ల బృందం

సిద్దిపేటటౌన్(సిద్దిపేట): కేంద్ర ప్రభుత్వం జాతీయ మెడికల్ కమిషన్ బిల్లు ప్రవేశపెట్టడం సరికాదని సిద్దిపేట ఐఎంఏ అసోసియేషన్ సభ్యులు అన్నారు. మంగళవారం సిద్దిపేటలో నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ అంబేడ్కర్ సర్కిల్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఐఎంఏను రద్దు చేయడం వల్ల వైద్యులే కాకుండా, ప్రజలు సైతం ఇబ్బందులు పడతారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు రాంచందర్‌రావు, చంద్రారెడ్డి, స్వామి, రాంమోహన్, రవికాంత్, తిరుమల్‌రెడ్డి, ఫణిందర్‌రెడ్డి, గణేష్, సతీష్, గాయత్రి, రమాదేవి, భాస్కర్‌రావు, శివరామాచారి, వీవీరావు తదితరులు పాల్గొన్నారు.

పరిమళించిన మానవత్వం

- మతిస్థిమితం లేని అనాథ మహిళను చేరదీసిన జెడ్పీటీసీ సభ్యురాలు
- కొత్త బట్టలు ఇచ్చి ప్రతీ రోజూ భోజనం


లచ్చక్కకు భోజనం అందిస్తున్న ఏల్పుల గౌతమి, మహేష్

దుబ్బాక టౌన్: తల్లిదండ్రులకు తిండి పెట్టని ఈ రోజుల్లో ఇంకా మానవత్వం బతికే ఉందని నిరూపించారు దుబ్బాక జెడ్పీటీసీ సభ్యురాలు ఏల్పుల గౌతమి. వివరాల్లోకి వెళ్తే.. కొన్నేళ్లుగా మతిస్థిమితంగా లేని తెలంగాణ లచ్చక్కగా అందరూ పిలిచే మహిళ దుబ్బాక పట్టణంలో ఉంటోంది. లచ్చక్క తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ ఆందోళనలు జరిగినా ముందుండేది. పలుసార్లు పోలీసుల లాఠీచార్జిలో దెబ్బలు సైతం తిన్నది. నా అన్న వారు లేని లచ్చక్క రోడ్లపై తిరుగుతూ అడుక్కునేది. తిండి సరిగ్గా లేక అవస్థలు పడుతుండేది. ఈ క్రమంలో చలికి గజగజ వణుకుతూ లచ్చక్క పడుతున్న అవస్థలను చూసి దుబ్బాక జెడ్పీటీసీ సభ్యురాలు దంపతులు ఏల్పుల గౌతమి, మహేష్ చలించారు. వెంటనే లచ్చక్కకు స్వెట్టర్, చీరలు, కప్పుకోవడానికి దుప్పటి, ఇతర సామగ్రిని కొని అందించారు. అంతేగాకుండా ప్రతి నిత్యం లచ్చక్కకు కడుపునిండా భోజనం పెట్టాలని నిర్ణయించుకొని వెంటనే అమలు చేస్తున్నారు. నాలుగు రోజులుగా లచ్చక్కకు తమ ఇంట్లో తయారు జేసిన భోజనం తీసుకు వెళుతూ కడుపునిండా పెడుతున్నారు. లచ్చక్కను చేరదీసిన జెడ్పీటీసీ సభ్యురాలు దంపతులను పలువురు అభినందించారు. లచ్చక్క సైతం తిన్న రేవు తలవాలన్నట్టుగా కనిపించిన వారికల్లా బట్టలు చూపిస్తూ, రోజూ బువ్వ పెడుతుండు మహేషన్న.. చల్లగా ఉండాలంటూ దీవనలు అందిస్తోంది.

అయుత ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరణ



మోడల్ స్కూల్ ఎదుట పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

హుస్నాబాద్: సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించే అయుత ధర్మదీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. మంగళవారం పట్టణంలోని ఆర్డీఓ, తహసీల్దార్, మండల పరిషత్, మోడల్ స్కూల్‌తోపాటు ఇతర కార్యాలయాల్లో పోస్టర్లను రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎస్ఈయూ రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ లెక్కల వీరేశం మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానం రద్దు కోసం రెండేళ్లుగా ఈ సంఘం ఉద్యమిస్తోందని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పాత విధానాన్ని సాధించేందుకు అయుత ధర్మదీక్ష చేస్తున్నామని వీరేశం తెలిపారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, దీన్ని సాధించుకునేందుకు ఉద్యోగులు గజ్వేల్‌కు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షుడు బి. రాజు, వెల్పుల స్వామి, మహేష్, పున్నంచందర్, విష్ణు, నక్క శ్రీనివాస్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి

సమ్మె నోటీస్ ఇచ్చిన ఆశ వర్కర్లు


సమ్మె నోటీసు ఇస్తున్న ఆశ వర్కర్లు

దుబ్బాక: దేశవ్యాప్తంగా పని చేస్తున్న అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశా, ఎన్‌హెచ్‌ఎం, సర్వ శిక్ష అభియాన్, ఐకేపీ, ఈజీఎస్ లాంటి ప్రభుత్వ స్కీంలలో పని చేసే వారందరినీ కార్మికులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గొడ్డుబర్ల భాస్కర్ డిమాండ్ చేశారు. దుబ్బాక మండలం తిమ్మాపూర్ పీహెచ్‌సీ పరిధిలో పని చేస్తున్న ఆశ వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం సీహెచ్‌ఓ మరియకు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించుకోవడానికి అలవాటుపడ్డాయన్నారు. వెట్టి విముక్తి కోసం స్కీం వర్కర్లు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రతీ ఉద్యోగికి రూ. 18 వేల వేతనం చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ స్కీం వర్కర్లు ఈ నెల 17న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు భారతి, లక్ష్మి, మంజుల, శారద, లత, శోభ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దళితుల విజయయాత్రపై దాడి పిరికిపంద చర్య

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

గజ్వేల్: మహారాష్ట్రలోని బీమ్‌కోరేగావ్‌లో దళితుల విజయయాత్రపై దాడి చేయడం పిరికిపంద చర్యగా డీబీఎఫ్(దళిత బహుజన ఫ్రంట్) జాతీయ కార్యదర్శి పి. శంకర్ అభివర్ణించారు. ఈ దాడిని ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం గజ్వేల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితులపై పథకం ప్రకారం దాడి చేసి ఒకరి మృతికి కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన 20లక్షల దళిత బహుజనులు విజయయాత్రను నిర్వహించి మహర్ సైనిక అమరవీరులను స్మరించుకున్నారన్నారు. ఆనవాయితీగా జరిగే ఈ కార్యక్రమంపై దుండగులు దాడి చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, పాలక మండలి నియామకంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అణిచివేసే దిశగా కమిషన్ పనిచేయాలని కోరారు.

12

మన సిద్దిపేట

సాక్షి సిద్దిపేట

బుధవారం | జనవరి | 3 | 2018

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ



జిల్లా కేంద్రంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం కల్పించడంతోపాటు ప్రజలే సొంతంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు చాలా మంది నాయకులు వారి పరిధిలోని రోడ్లు, వార్డుల్లో కనిపించిన చెత్తను తీసివేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్

-స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

ఘనంగా కొమ్మూరి జన్మదినం



కేక్ కట్ చేస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక మనోచేతన మానసిక వికలాంగుల కేంద్రంలో కొమ్మూరి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అక్కడ ఉన్న దివ్యాంగులకు ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుగారి శశిధర్‌రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ జయలక్ష్మి, అల్లాడి శ్రీనివాస్, ఎంపీటీసీ పుల్లం అనురాధ భిక్షపతి, రేగులపల్లి విజయలక్ష్మి, నాయకులు మంజె మల్లేశం, బుట్టి భిక్షపతి, పచ్చిమడ్ల పెంటయ్య, అకుల శివయ్య, పుర్మ సంజీవరెడ్డి, కర్క సంతోష్‌రెడ్డి, రేగులపల్లి సాయికుమార్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ భవనం నిర్మించాలి



వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థులు

సిద్దిపేటఅర్బన్: బీసీ హాస్టల్ విద్యార్థులకు సొంత భవనం నిర్మించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సిద్దిపేట నగర కార్యదర్శి ఆటకారి గిరీశ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నూతన జిల్లాల్లో సిద్దిపేట ప్రథమంలో ఉందని, కానీ నేటికీ బీసీ హస్టల్ విద్యార్థులకు సొంత భవనం లేకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి గుండం పవన్, భరత్, అమ్రేష్, రాకేశ్, పవన్ కళ్యాణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు



క్రికెట్ ఆట ఆడుతున్న ఎమ్మెల్యే బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): క్రీడలతో స్నేహసంబంధాలు పెరుగుతాయని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బెజ్జంకి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెజ్జంకిలో నిర్వహించె ఎమ్మెల్యే, ఎంపీ క్రికెట్ ట్రోఫీ జిల్లా స్థాయి టోర్నమెంట్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఈటోర్నమెంట్‌కు జట్లు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. గెలుపు ఓటములు క్రీడల్లో సహజమని క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసి సభ్యుడు తన్నీరు శరత్‌రావు, బెజ్జంకి, ఇల్లంతకుంట ఎంపీపీలు ఒగ్గ దామోదర్, అయిలయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, సర్పంచ్ రావుల నర్సయ్య, ఎంపీటీసీ లక్ష్మణ్, నిర్వాహకులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఆర్థికసాయం అందజేత

బెజ్జంకిలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా కల్లెపల్లి యూత్ సభ్యులకు ఉపసర్పంచ్ సంతోష్ క్రికెట్ కిట్టు కోసం రూ. 5వేలు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా అందజేశారు. బెజ్జంకి సర్పంచ్ రావుల నర్సయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రసమయి బాలకిషన్ కేకును కట్ చేశారు. అనంతరం టీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు ఇరుముల్ల సుగుణ తల్లి ఇటీవల మృతి చెందగా ఆమెను పరామర్శించారు.

గాలికుంటు టీకాలు వేయించాలి

నంగునూరు(సిద్దిపేట): పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు వేయించాలని కురమ సంఘం మండలాధ్యక్షుడు బెదురు తిరుపతి రైతులకు సూచించారు. సిద్దన్నపేటలో మంగళవారం గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తిరుపతి మాట్లాడుతూ పశువులకు వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున పాకలను శుభ్రంగా ఉంచుకోవాన్నారు. వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకుకోవాలన్నారు. వ్యాధి సోకినట్లు అనుమానం కలిగితే వెంటనే పశువైద్యున్ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి వేణుగోపాల్, శివశంకర్ పాల్గొన్నారు.

మీసేవలో జీవన్ ప్రమాణ్ పత్రాల లభ్యం

బెజ్జంకి(సిద్దిపేట): మీసేవ కేంద్రాల్లో వృద్ధులకు, రిటైర్డ్ ఉద్యోగులు, బీడీ కార్మికులు జీవన్ ప్రమాణ్ పత్రాలు పొందవచ్చు. ఆపరేటర్ మానాల తిరుపతమ్మ, టీఎంఓ కోశాధికారి మానాల రవిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి

చేర్యాల(సిద్దిపేట): కొండపాక మండల కేంద్రంలో దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి బుంజూరు విజయ్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ... దళితులపై దాడికి పాల్పడడం సరికాదన్నారు. కేసీఆర్ పాలనలో దళితులకు రక్షణ పూర్తిగా కరువైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దాడికి కారకుడైన దేవేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన పెద్ద ఎత్తున అందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్‌నర్సయ్య, యాదగిరి, రవీందర్, ప్రసాద్, నవజీవన్, దర్శనం వెంకన్న, ఐలయ్య, కరుణాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న చైర్మన్ రాజనర్సు, కమిషనర్

సిద్దిపేటజోన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు కేక్ కట్ చేసి శుభాకంక్షాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల మల్లికార్జున్, వెంకట్‌గౌడ్, గ్యాదరి రవి, తాల్లపల్లి సత్యనారాయణ, బ్రహ్మం, సాకీ, ఆనంద్, నర్సింహులు, నర్సయ్యా, ఐలయ్యా, రామన్న, డీఈ లక్ష్మణ్, టీపీఓ స్వామి నాయక్ ,ఆర్వో వెంకటనారాయణ, మేనేజర నరేందర్ , ఏఈలు రాజీవ్, యాదగిరి, టీపీబీఓలు రఘు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బెజ్జంకి(సిద్దిపేట): వ్యవసాయరంగానికి 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు మండలంలోని లక్ష్మీపూర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శంకరయ్య, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, దుర్గయ్య, పాల్గొన్నారు.

నేటి కోసం మేటి సంకల్పం



బోర్డులు అవిష్కరిస్తున్న మేనేజర్ నరేందర్

సిద్దిపేటజోన్: ప్రేరణ కల్గించే సూక్తులతో నేటి కోసం మేటి సంకల్పం అనే వినూత్న ప్రక్రియను మంగళవారం బ్రహ్మకుమారిస్ అధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. థాట్ ఫర్ టుడే పేరిట పలు సూక్తులతో కూడిన బోర్డులను విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్, సంస్థ ప్రతినిధులు స్వప్న, ఓంకార్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

స్వామి గౌడ్
జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి
అంశం: వైకుంఠధామాల నిర్మాణాలు



సిద్దిపేటటౌన్:

సాక్షి: డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు?

డీఆర్‌డీఓ: ప్రస్తుతం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు నిర్మాణాలు చేపడతున్నాం.

సాక్షి: మొత్తం ఎన్ని గ్రామాల్లో నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి?

డీఆర్‌డీఓ: మొత్తం జిల్లా వ్యాప్తంగా 379 గ్రామాల్లో నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయి.

సాక్షి: వీటిలో ఎన్ని గ్రామాల్లో నిర్మాణాలు ప్రారంభమయ్యాయి?

డీఆర్‌డీఓ: మంజూరైన వైకుంఠధామల్లో 185 గ్రామాల్లో ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభమయ్యాయి.

సాక్షి: వైకుంఠధామాలను అన్ని గ్రామాల్లో ఎప్పటిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు?

డీఆర్‌డీఓ: వైకుంఠధామాల నిర్మాణాలను ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

సాక్షి: గ్రామాల్లో నిర్మించే ఒక్కో వైకుంఠధామానికి ప్రభుత్వం ఎన్ని నిధులు మంజూరు చేస్తుంది?

డీఆర్‌డీఓ: అన్ని గ్రామాలకు ఒకే విధంగా ఒక్కో వైకుంఠధామానికి రూ. పది లక్షల నిధులు మంజూరు అయ్యాయి.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

$\Delta PQB \sim \Delta CDB$ అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

$\Delta PQD \sim \Delta ABD$

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= $4x$–3, AE=$8x$–7, BD= $3x$–1, CE= $5x$–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.




5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)

'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'



లంబకోణ త్రిభుజం ΔABCలో


$\angle B = 90^0$ అయితే..

$(AC)^2 = (AB)^2+(BC)^2$

మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?


జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..
దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.
నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.
పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం
AC = x మీ. అనుకుంటే..
పటం నుంచి AE = 24 మీ.,
CE = CD–DE =12 – 5 = 7 మీ.
లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం
$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$
$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$


$\therefore$ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి
$(AQ)^2=(AC)^2 + (QC)^2$,
$(BP)^2 = (BC)^2 + (CP)^2$
$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$
$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$
$= AB^2 + PQ^2$
($\because$ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$,
$PQ^2= PC^2+ QC^2$)

3.




పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..
$(AC)^2+(BD)^2 =$
$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$
రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి
$(AC)^2+(BD)^2=$
$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$
$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$
$\Rightarrow 576+100 = 4(AB)^2$
$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$
$\therefore AB = 13$ సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. ($\because 13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,
AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.
13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$= \frac{1}{2}$ భూమి × ఎత్తు

$= \frac{1}{2} \times BC \times AC = \frac{1}{2} \times 5 \times 12 = 30cm^2$


ΔABC వైశాల్యం$= \frac{1}{2}$ భూమి×ఎత్తు

$= \frac{1}{2} \times AB \times CD = \frac{1}{2} \times 13 \times p$

$\Rightarrow \frac{1}{2} \times 13 \times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$


= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి
i) pc= ab,
ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. $2\sqrt{a}$ సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.

Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.


The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.



Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ ఎస్‌జీటీ/ఎస్‌ఏ - ఇంగ్లిష్ ప్రత్యేకం

Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





ఫ్రీ వైఫై

- ప్రభుత్వ బడుల్లో ఇంటర్నెట్ సౌకర్యం
- త్వరలో ఉచిత సేవలు ప్రారంభం
- జిల్లాలో 205 పాఠశాలలు ఎంపిక



తిగుల్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

జగదేవ్‌పూర్(గజ్వేల్): ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో ఈ సౌకర్యం కల్పించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యాబోధన చేయాలనే లక్ష్యంతో సర్కార్ అడుగులు వేస్తోంది. ఈక్రమంలో జిల్లాలోని 205 పాఠశాలల్లో ఫ్రీ వైఫై సదుపాయం అందుబాటులోకి తీసుకురావాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు వైఫై రూటర్లు, సిమ్‌లు అందజేస్తున్నారు.

కంప్యూటర్ విద్యాబోధన

జిల్లాలో మొత్తం 972 పాఠశాలలు ఉండగా.. వీటిలో 631 ప్రాథమిక, 115 ప్రాథమికోన్నత, 226 జడ్పీహెచ్‌ఎస్, 22 కేజీబీవీ, మోడల్, గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 86,989 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న ఉన్నత పాఠశాలల్లో చాలా వరకు కంప్యూటర్ విద్యాబోధనకు శిక్షకులను నియమించినా.. వారికి చాలీచాలని వేతనాలు ఇస్తున్నారు. ఆయా వేతనాలు సైతం సకాలంలో చెల్లించకపోవడంతో కంప్యూటర్ విద్య అటకెక్కింది. కంప్యూటర్ విద్యలో శిక్షణ ఇచ్చే సంస్థలు కూడా అంతంగా పట్టించుకోలేదు. ఫలితంగా చాలా పాఠశాలల్లో విద్యార్థులు కంప్యూటర్ విద్యకు నోచుకోలేదు. ఈనేపథ్యంలో కంప్యూటర్ విద్యను తిరిగి విద్యార్థులకు నేర్పించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇటీవల జిల్లా విద్యాశాఖ శిక్షణ కేంద్రంలో మ్యాథ్స్, సైన్స్ ఉపాధ్యాయులకు కంప్యూటర్ విద్యాబోధన మాడ్యుల్స్‌లో శిక్షణ ఇచ్చారు.

బలోపేతానికి చర్యలు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేయడంతో పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తోంది. కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన చేసేందుకు ఇంటర్నెట్ తీసుకొస్తోంది. అంతే కాకుండా పాఠశాలలో బోగస్ విద్యార్థుల గుర్తింపునకు చైల్డ్ ఇన్ఫో కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇదిలా ఉండగా, విద్యార్థుల ఆధార్ నంబర్, సమగ్ర సమాచారం నమోదు చేయడంలో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో ఇంటర్నెట్ లేకపోవడంతో ప్రైవేట్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో పనిభారం, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల జీతభత్యాలు, ఇతర ఫైళ్ల ప్రభుత్వానికి పంపడంలో ఎన్నో సమస్యలు. ఇకపై పాఠశాలలో ఇంటర్నెట్ ఏర్పాటుతో సమస్యలకు ఫుల్‌స్టాప్ పడినట్టే.

జిల్లాలో పోలీసు 30 యాక్ట్


శివకుమార్, పోలీసు కమిషనర్

సిద్దిపేటఅర్బన్: పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 31వ తేదీ వరకు పోలీసు 30, 30(ఏ) యాక్ట్ అమల్లో ఉంటుందని పోలీసు కమిషనర్ శివకుమార్ తెలిపారు. జిల్లాలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ఏసీపీల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

'మల్లన్న' బుకింగ్ ఆదాయం రూ.11 లక్షలు

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయానికి రెండు రోజుల ఆదాయం రూ.11,26,945 వచ్చింది. ఈమేరకు మంగళవారం ఆలయ అధికారులు మాట్లాడుతూ.. మల్లికార్జునస్వామి దర్శనానికి ఆదివారం, సోమవారం భక్తులు భారీగా తరలిరావడంతో ఈ ఆదాయం సమకూరిందన్నారు. ఆదివారం బుకింగ్ ఆదాయం రూ.6,27,605 రాగా సోమవారం రూ.4,99,340 వచ్చిందని చెప్పారు. దర్శనాల బుకింగ్, స్వామి లడ్డు ప్రసాదాల విక్రయాలు, పట్నాలు–బోనాల టికెట్ల బుకింగ్ ఆదాయంతో పాటు గదుల విచారణ, తలనీలాలు టికెట్లు, అభిషేకాలు, కల్యాణం టికెట్లతో ఈ ఆదాయం చేకూరిందన్నారు.

బార్ అసోసియేషన్‌లో నూతన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న న్యాయమూర్తి ప్రతిమ

సిద్దిపేటఅర్బన్: జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు కోర్టు ఆవరణలో మంగళవారం నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ఆరో అదనపు న్యాయమూర్తి ప్రతిమ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదలకు తగిన న్యాయం జరిగేలా న్యాయవాదులు పనిచేయాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి సరిత, జూనియర్ సివిల్ జడ్జి సంపత్.. నూతన సంవత్సరం అందరికి సంతోషం కలిగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాసాల వెంకటలింగం, సీనియర్ న్యాయవాదులు వెంకటేశ్వర్లు, ఆత్మరాములు, జనార్దన్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, తుంగ కనకయ్య, శ్రీశైలం, శివచరణ్, శ్రీను, గొడుగు రాజేశ్, తాటికొండ రమేష్, రాము, రామకృష్ణ, మల్లేశం, అరుణ, రాజ్యలక్ష్మి, అనిత, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా ఫలితాలు సాధిద్దాం


విజయకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఐసీడీఎస్ అధికారులు

సిద్దిపేటజోన్: సమష్టిగా పనిచేసి కొత్త సంవత్సరంలో ఉత్తమ ఫలితాలను సాధిద్దామని సిద్దిపేట, జనగామ జిల్లాల మహిళ, శిశు సంక్షేమ శాఖ కో–ఆర్డినేటర్ బూర విజయ ఐసీడీఎస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనాబేగం ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది.. విజయను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్, జహీర్, ఇంద్రారెడ్డి, నిర్మాల, సరిత తదితరులున్నారు.





ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట పట్టణంలోని కార్తికేయ నగర్ కాలనీలోని సీసీరోడ్డు గుంతలమయంగా మారింది. దాని పక్కనే ఉన్న నీటి ట్యాంక్ నిండినపుడు అ నీరు అగుంతలోకి వచ్చి చేరుతోంది. దీంతో ఆ కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దారి వెంట వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఆ గుంతలతో ప్రమాదానికి గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు అగుంతలను పూడ్చలని కోరుతున్నాం. పంపిన వారు: అజయ్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866553321

శిథిల ట్యాంకులతో పరేషాన్

- ఆందోళన చెందుతున్న ప్రజలు
- అలంకారప్రాయంగా వాటర్ ట్యాంకులు
- పట్టించుకోని అధికారులు

బెజ్జంకి(సిద్దిపేట): తాగునీటి కోసం ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రమాదాలు జరుగుతాయేమోనని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని వీరాపూర్, బేగంపేట గ్రామాలల్లో ఆరు వేల లీటర్ల తాగునీటి ట్యాంకులను సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్మించారు. అప్పటి నుంచి మరమ్మతులు చేపట్టకపోవడంతో పలు చోట్ల ట్యాంకులు ధ్వంసమై నీల్లు కారుతున్నాయి. వీరాపూర్‌లో 1993లో 60వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకును నిర్మించారు. ట్యాంకు పెచ్చులుడుతుండటమే కాకుండా కింది పిల్లర్లు సైతం ధ్వంసం అయింది. కాగా గ్రామంలోని 1100 జనాభాకు ఒక్కటే ట్యాంకు ఉంది. పూర్తిగా శిథిలావస్థకు చేరిన ట్యాంకు ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయపడుతున్నారు.



బెజ్జంకిలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకు



వాటర్ ట్యాంకుపై చెట్టు



పెచ్చులూడుతున్న ట్యాంకు పిల్లర్లు

తప్పని తాగునీటి అవస్థలు..
ప్రజాప్రతినిధులకు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బేగంపేటలోని ప్రధాన రోడ్డు పక్కన ఉన్న పురాతన ట్యాంకు నుంచి నీళ్లు లీకవుతున్నాయి. వీటిని తొలగించి కొత్త ట్యాంకులను నిర్మించాలని స్థానికులు వేడుకుంటున్నారు. లక్షలు వెచ్చించి బెజ్జంకి, పోతారం గ్రామాల్లో నిర్మించిన వాటర్ ట్యాంకులు ఉపయోగంలోకి రాకపోవడంతో ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు.

కొత్త ట్యాంకు నిర్మించాలి

ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నందున మండలంలోని వీరాపూర్‌లోని శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంకును ధ్వంసం చేసి కొత్త ట్యాంకును నిర్మించాలి. ఎమ్మెల్యే , ఆర్‌డబ్లూఎస్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి వెంటనే కొత్త ట్యాంకులు నిర్మించాలి.

–రేవోజు సమత, సర్పంచ్ వీరాపూర్

ట్యాంకులను పరిశీలిస్తాం

మండలంలోని శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంకులను టెక్నికల్ అధికారులతో పరిశీలిస్తాం. సంబంధిత అధికారుల సూచనలతో ట్యాంకులను మరమ్మతులు చేస్తాం. వీరాపూర్ ట్యాంకుపైన గతంలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అధికారుల సూచన మేరకు తదుపరి చర్యలుంటాయి.

– రేణుక, ఏఈ ఆర్‌డబ్ల్యూస్

న్యూస్ బాక్స్

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థి

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ఆకునూరు–1 ఎంపీటీసీ ఉపఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. గడువు ముగిసే సమయానికి 9 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి వై.నర్సయ్య తెలిపారు. చివరిరోజైన మంగళవారం 5 నామినేషన్లు దాఖలైనట్లు వివరించారు. తొమ్మిది నామినేషన్లలో టీఆర్‌ఎస్– రెండు, కాంగ్రెస్–రెండు, టీడీపీ– రెండు, సీపీఎం, సీపీఐ, బీజేపీల నుంచి ఒక్కో నామినేషన్ దాఖలయ్యాయి. టీఆర్‌ఎస్ తరుపున శిగుళ్ల నర్సమ్మ, శిగుళ్ల రాజులు, కాంగ్రెస్ నుంచి తాటికొండ వేణుగోపాల్, సుంకరి శ్రీదర్‌గౌడ్‌లు, టీడీపీ నుంచి బోయిని హరికృష్ణ, కోయినేని నర్సింహులు, సీపీఎం నుంచి స్వర్గం శ్రీకాంత్, సీపీఐ నుంచి కంతుల రాజు, బీజేపీ నుంచి అవ్వల్ శ్రీనివాస్‌లు నామినేషన్ దాఖలు చేశారు.

జగన్ పాదయాత్రకు జేజేలు



ఇమ్రాన్

నంగునూరు(సిద్దిపేట): వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంకల్పయాత్రకు జనం జేజేలు పలుకుతున్నారని పార్టీ మండల కన్వీనర్ ఎండీ ఇమ్రాన్ అన్నారు. మంగళవారం నంగునూరులో విలేకరులతో మట్లాడారు. రాజన్న రాజ్యం జగనన్నతోనే సాధ్యమని ప్రజల్లో విశ్వాసం కలిగిందని 2019లో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

చిట్టి దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కొమురవెల్లి(సిద్దిపేట): దళిత యువకులపై అకారణంగా దాడి చేశాడని కేవీపీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి దిష్టి బొమ్మను మంగళవారం దహనం చేసి నిరసన తెలిపారు. ఆ సంఘం మండల కార్యదర్శి తాడూరి నరేశ్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అకారణంగా దళిత యువకులపై దాడులు చేయడం సరికాదన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సనాధి భాస్కర్, దాసరి ఈశ్వర్, తాడూరి రవీందర్, రమేశ్, మహేందర్, కార్తీక్‌లు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ప్రజలు సహకరించాలి

సిద్దిపేటజోన్: స్వచ్ఛ సర్వేక్షణ్–2018లో సిద్దిపేట మెరుగైన ర్యాంకును సాధించడానికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు సూచించారు. మంగళవారం వారు కొమటి చెరువును సందర్శించారు. సందర్శినకు వచ్చే ప్రజలు చెత్త, చెదారాన్ని కింద వేయకుండా డస్ట్‌బిన్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం అడ్వేంచర్ పార్క్‌లో జరుగుతున్న పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఓఎస్‌డీ బాలరాజు, డీఈ లక్ష్మణ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

లోకల్ వాయిస్

సీసీ రోడ్లను నిర్మించాలి



సిద్దిపేటరూరల్: ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ రోడ్లను ధ్వంసం చేసి పైప్‌లైను వేయడం వల్ల వాహనదారులకు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. ధ్వంసం జరిగిన సీసీ రోడ్లపై మళ్లీ సీసీ వేసి మరమ్మతులు చేయాలి.

–తాడెపు శ్రీనివాస్, రాఘవాపూర్



మన సిద్దిపేట

సాక్షి సిద్దిపేట

బుధవారం | జనవరి | 3 | 2018

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

బీసీ హాస్టల్ భవనం నిర్మించాలి



వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థులు

సిద్దిపేటఅర్బన్: బీసీ హాస్టల్ విద్యార్థులకు సొంత భవనం నిర్మించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సిద్దిపేట నగర కార్యదర్శి ఆటకారి గిరీశ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నూతన జిల్లాల్లో సిద్దిపేట ప్రథమంలో ఉందని, కానీ నేటికి బీసీ హాస్టల్ విద్యార్థులకు సొంత భవనం లేకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి గుండం పవన్, భరత్, అమ్రేష్, రాకేశ్, పవన్ కళ్యాణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి

చేర్యాల(సిద్దిపేట): కొండపాక మండల కేంద్రంలో దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి బుంజూరు విజయ్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ... దళితులపై దాడికి పాల్పడడం సరికాదన్నారు. కేసీఆర్ పాలనలో దళితులకు రక్షణ పూర్తిగా కరువైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దాడికి కారకుడైన దేవేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన పెద్ద ఎత్తున అందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్‌నర్సయ్య, యాదగిరి, రవీందర్, ప్రసాద్, నవజీవన్, దర్శనం వెంకన్న, ఐలయ్య, కరుణాకర్, రాజెందర్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్

జిల్లా కేంద్రంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం కల్పించడంతోపాటు ప్రజలే సొంతంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు చాలా మంది నాయకులు వారి పరిధిలోని రోడ్లు, వార్డుల్లో కనిపించిన చెత్తను తీసివేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

-స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, సిద్దిపేట

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు



క్రికెట్ ఆట ఆడుతున్న ఎమ్మెల్యే బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): క్రీడలతో స్నేహసంబంధాలు పెరుగుతాయని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బెజ్జంకి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెజ్జంకిలో నిర్వహించె ఎమ్మెల్యే, ఎంపీ క్రికెట్ ట్రోఫీ జిల్లా స్థాయి టోర్నమెంట్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఈటోర్నమెంట్‌కు జట్లు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. గెలుపు ఓటములు క్రీడల్లో సహజమని క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శరత్‌రావు, బెజ్జంకి, ఇల్లంతకుంట ఎంపీపీలు ఒగ్గ దామోదర్, అయిలయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, సర్పంచ్ రావుల నర్సయ్య, ఎంపీటీసీ లక్ష్మణ్, నిర్వాహకులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఆర్థికసాయం అందజేత

బెజ్జంకిలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా కల్లెపల్లి యూత్ సభ్యులకు ఉపసర్పంచ్ సంతోష్ క్రికెట్ కిట్టు కోసం రూ. 5వేలు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా అందజేశారు. బెజ్జంకి సర్పంచ్ రావుల నర్సయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రసమయి బాలకిషన్ కేకును కట్ చేశారు. అనంతరం టీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు ఇరుముల్ల సుగుణ తల్లి ఇటీవల మృతి చెందగా ఆమెను పరామర్శించారు.

మున్సిపల్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న చైర్మన్ రాజనర్సు, కమిషనర్

సిద్దిపేటజోన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు కేక్ కట్ చేసి శుభాకంక్షాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల మల్లికార్జున్, వెంకట్‌గౌడ్, గ్యాదరి రవి, తాల్లపల్లి సత్యనారాయణ, బ్రహ్మం, సాకీ, ఆనంద్, నర్సింహులు, నర్సయ్య, ఐలయ్య, రామన్న, డీఈ లక్ష్మణ్, టీపీఓ స్వామి నాయక్ ,ఆర్వో వెంకటనారాయణ, మేనేజర నరేందర్ , ఏఈలు రాజీవ్, యాదగిరి, టీపీబీఓలు రఘు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బెజ్జంకి(సిద్దిపేట): వ్యవసాయరంగానికి 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు మండలంలోని లక్ష్మీపూర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శంకరయ్య, ఎంపీటిసీ తిరుపతిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, దుర్గయ్య, పాల్గొన్నారు.

నేటి కోసం మేటి సంకల్పం



బోర్డులు అవిష్కరిస్తున్న మేనేజర్ నరేందర్

సిద్దిపేటజోన్: ప్రేరణ కల్గించే సూక్తులతో నేటి కోసం మేటి సంకల్పం అనే వినూత్న ప్రక్రియను మంగళవారం బ్రహ్మకుమారిస్ అధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. థాట్ ఫర్ టుడే పేరిట పలు సూక్తులతో కూడిన బోర్డులను విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్, సంస్థ ప్రతినిధులు స్వప్న, ఓంకార్ పాల్గొన్నారు.

ఘనంగా కొమ్మూరి జన్మదినం



కేక్ కట్ చేస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక మనోచేతన మానసిక వికలాంగుల కేంద్రంలో కొమ్మూరి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అక్కడ ఉన్న దివ్యాంగులకు ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుగారి శశిధర్‌రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ జయలక్ష్మి, అల్లాడి శ్రీనివాస్, ఎంపీటీసీ పుల్లం అనురాధ భిక్షపతి, రేగులపల్లి విజయలక్ష్మి, నాయకులు మంజె మల్లేశం, బుట్టి భిక్షపతి, పచ్చిమడ్ల పెంటయ్య, అకుల శివయ్య, పుర్మ సంజీవరెడ్డి, కర్క సంతోష్‌రెడ్డి, రేగులపల్లి సాయికుమార్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు వేయించాలి

నంగునూరు(సిద్దిపేట): పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు వేయించాలని కురమ సంఘం మండలాధ్యక్షుడు బెదురు తిరుపతి రైతులకు సూచించారు. సిద్దన్నపేటలో మంగళవారం గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తిరుపతి మాట్లాడుతూ పశువులకు వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున పాకలను శుభ్రంగా ఉంచుకోవాన్నారు. వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకుకోవాలన్నారు. వ్యాధి సోకినట్లు అనుమానం కలిగితే వెంటనే పశువైద్యున్ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి వేణుగోపాల్, శివశంకర్ పాల్గొన్నారు.

మీసేవలో జీవన్ ప్రమాణ్ పత్రాల లభ్యం

బెజ్జంకి(సిద్దిపేట): మీసేవ కేంద్రాల్లో వృద్ధులకు, రిటైర్డ్ ఉద్యోగులు, బీడీ కార్మికులు జీవన్ ప్రమాణ్ పత్రాలు పొందవచ్చు. ఆపరేటర్ మానాల తిరుపతమ్మ, టీఎంఒ కోశాధికారి మానాల రవిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటర్వ్యూ





స్వామి గౌడ్

అంశం: వైకుంఠధామాల నిర్మాణాలు

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

సిద్దిపేటటౌన్:

సాక్షి: డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు?

డీఆర్‌డీఓ: ప్రస్తుతం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు నిర్మాణాలు చేపడతున్నాం.

సాక్షి: మొత్తం ఎన్ని గ్రామాల్లో నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి?

డీఆర్‌డీఓ: మొత్తం జిల్లా వ్యాప్తంగా 379 గ్రామాల్లో నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయి.

సాక్షి: వీటిలో ఎన్ని గ్రామాల్లో నిర్మాణాలు ప్రారంభమయ్యాయి?


డీఆర్‌డీఓ: మంజూరైన వైకుంఠధామల్లో 185 గ్రామాల్లో ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభమయ్యాయి.

సాక్షి: వైకుంఠధామాలను అన్ని గ్రామాల్లో ఎప్పటిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు?

డీఆర్‌డీఓ: వైకుంఠధామాల నిర్మాణాలను ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

సాక్షి: గ్రామాల్లో నిర్మించే ఒక్కో వైకుంఠధామానికి ప్రభుత్వం ఎన్ని నిధులు మంజూరు చేస్తుంది?

డీఆర్‌డీఓ: అన్ని గ్రామాలకు ఒకే విధంగా ఒక్కో వైకుంఠధామానికి రూ. పది లక్షల నిధులు మంజూరు అయ్యాయి.



హలో సాక్షి..

దుబ్బాక :9989066762 ,
దుబ్బాక టౌన్ :9885858881,
దుబ్బాక రూరల్ :9966415234 ,
రాయపోల్ :9949062629 ,
మిరుదొడ్డి :9553095902 ,
తొగుట :9441559364

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

వసతిగృహాల్లో నాణ్యమైన భోజనం

- విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం
- ఉదయం సాయంత్రం మెనూ ప్రకారం వివిధ రకాల పదార్థాలు
- ప్రతి ఆదివారం బగారతో కూడిన చికెన్‌తో భోజనం
- పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా తీర్చిదిద్దుతున్న వార్డెన్లు

దుబ్బాకరూరల్: వసతి గృహాలల్లో ఉంటూ విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సన్నబియ్యంతో వంటలు చేసి విద్యార్థులకు అందిస్తున్నారు. అదే విధంగా విద్యార్థులకు ఉదయం – సాయంత్రం మెను ప్రకారం వివిధ రకాల ఆహారం అందిస్తున్నారు. దుబ్బాకలో బాలుర, బాలికల వసతి గృహాలు ఉన్నాయి. ఎస్సీ(ఎ), ఎస్సీ(బి), బీసీలకు చెందిన బాలుర వసతి గృహాలు ఉన్నాయి. అదేవిధంగా ఎస్సీ, బీసీలకు చెందిన బాలికల వసతి గృహాలు ఉన్నాయి. బాలుర వసతి గృహాల్లో–300లకు పైగా విద్యార్థులు ఉన్నారు. బాలికల వసతి గృహాల్లో 130మందిపైగా విద్యార్థినులు ఉంటారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. ఇందులో 3వ, తరగతి నుంచి 10వ,తరగతి వరకు విద్యార్థులు ఉంటారు. ప్రతిరోజు ఉదయం రోజుకు ఒక్కో రకంగా విద్యార్థులకు ఆహారం అందిస్తున్నారు. అందులో రాగి మాల్ట్(తైదాంబలి), రవ్వ, ఇడ్లీ, దొడ్డు రవ్వ, సెమియాలు, పులిహోర, అరటి పండు ఇస్తారు. ప్రతిరోజు సాయంత్రం 5గంటలకు బొబ్బెర్లు, శనగలు, పెసర్లు, పల్లిపట్టిలు, బిస్కెట్లు, సెమియా ఇస్తారు. సాయంత్రం 6:30 నిమిషాలకు ఆహారంతో కూడిన కూరగాయలు, పప్పులు, ఆకుకూర లు, సాంబారు, మజ్జి గ, గుడ్డు ఇస్తారు . ఆదివారం విద్యార్థులకు చికెన్‌తో కూడిన బగారతో చేసిన ఆహా రాన్ని ఇస్తారు. విద్యార్థులకు ప్రతి రోజు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారు.



హాస్టల్‌లో భోజనం చేస్తున్న విద్యార్థులు

మంచిగా ఉంది..



మాకు వసతి గృహంలో ఉంటే చాలా బాగా అనిపిస్తుంది. ప్రతిరోజు ఉదయాన్నే నిద్ర లేస్తాం. గంట వరకు పుస్తకాలతో కుస్తీ పడతాం. వార్డెన్లు అందరిని చాలా బాగా చూసుకుంటారు. ఏది కావాలంటే అది ఇస్తారు. **–కుషల్, విద్యార్థి**

క్రమం తప్పకుండా ఆహారం..



హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు క్రమం తప్పకుండా మెను ప్రకారం వివిధ రకాల ఆహారాన్ని అంది స్తాం. విద్యార్థులు పౌష్టికంగా ఉండడానికి రాగి మాల్ట్, రవ్వ, సెమియాలు, పులిహోర, అరటి పండు ఇస్తాం. సాయంత్రం కూడా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తాం. **–మల్లేశం,వార్డెన్**

ప్రతి విద్యార్థిపై శ్రద్ధ..



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే కాకుండా ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెడతాం. విద్యార్థులు పాఠశాలకు వెళ్తున్నార లేదా అనేది ప్రతిరోజు గమనిస్తాం. పాఠశాలకు గైర్హాజరు కానివ్వకుండా చూస్తున్నాం. **–పురుషోత్తం, వార్డెన్**

నాణ్యమైన ఆహారం..



మాకు ప్రతిరోజు హాస్టల్‌లో ఉదయం – సాయంత్రం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారు. వంటకాలు చాలా బాగా చేస్తున్నారు. ఇక్కడ ఉంటే ఇల్లును కూడా మరచి పోతున్నాం. ప్రతి ఆదివారం చికెన్‌తో కూడిన బగార అన్నం పెడతారు. **–హరీశ్,విద్యార్థి**



మిరుదొడ్డి(దుబ్బాక): రోడ్లపై మురుగు పారుతూ అపరిశుభ్రతకు నెలవైన వైనంపై గత నెల డిసెంబర్ 27న 'సాక్షి'లో వచ్చిన వాట్సాప్ కథనానికి స్పందన లభించింది. మురుగు కాల్వల్లో పేరుకు పోయిన పూడికను అధికారులు తొలగించి సమస్యను పరిష్కరించారు. సమస్యకు పరిష్కారం చూపిన 'సాక్షి' చొరవను కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

న్యూస్ బాక్స్

మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు



మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక: దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని లచ్చపేట మైనార్టీ కమ్యూనిటీ హాల్‌కు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి రూ. 5 లక్షలు మంజూరు చేశారని మసీదు కమిటీ అధ్యక్షుడు ఎం.డీ. సలీం తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎంపీ స్వగృహంలో కలిసిన మజీదు కమిటీ సభ్యులకు నిధుల మంజూరు పత్రాలను ఎంపీ అందజేశారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులు మాట్లాడుతూ మైనార్టీలకు ఇచ్చిన మాట మేరకు ఎంపీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షల మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. లచ్చపేటలో కమ్యూనిటీ హాల్ లేక మైనార్టీలకు చాలా ఇబ్బందులు ఉండేవని, ఎంపీ నిధులను మంజూరు చేయడంతో తమ సమస్యలు తొలగిపోనున్నాయన్నారు. నిధులను మంజూరు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో అల్తాఫ్, అలీం, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మిరుదొడ్డి(దుబ్బాక): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ 'ధర్మదీక్ష' వాల్‌పోస్టర్లను మంగళవారం మిరుదొడ్డిలో పీహెచ్‌సీ డాక్టర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించి కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ యాదవరెడ్డి

తొగుట(దుబ్బాక):

తెలంగాణ ప్రాంత టీచర్స్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్‌ను ఎంఈఓ సత్తు యాదవరెడ్డి మంగళవారం మండల వనరుల కేంద్రం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి ఫలితాల్లో మండలాన్ని జిల్లాకు ఆదదర్శంగా నిలపాలని కోరారు. కొత్త ఏడాదిలో ఉపాధ్యాయులకు మేలు జరగాలని ఆయన ఆకాక్షించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా చేపడుతున్న రేషలైజేషన్ విధానాన్ని విరమించుకోవాలన్నారు. ఆదివాసి ప్రాంతంలో పాఠశాలలు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి ఉన్నత పాఠశాలను గురుకులాలుగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షకార్యదర్శులు రాములు, రవీందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు పృథ్వీధర్‌రావు, పరమేశ్వర్‌రెడ్డి, కృష్ణమోహన్, శ్రీనివాస్, బ్రంహ్మాచారి, షేక్ మదార్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలి



మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం వద్ద ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. మూలమలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు లేక వాహనదారులు ప్రమాదాల బారీన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మూలమలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. **– తిరుపతి, మిరుదొడ్డి**



వెండితెర



దుబ్బాక:హలో (శ్రీనివాస)-11.00,2.00,6.009.00
గజ్వేల్:MCA (సంతోష్) - 11.00,2.00,6.009.00
గజ్వేల్:హలో (యాదగిరి)-11.00,2.00,6.009.00

హరితహారంలో మమేకం..



మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరిత హారం కార్యక్రమంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. మిరుదొడ్డిలోని మిట్టకాని కుంట నుంచి అందెకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలకు అధికారుల ఆదేశాల మేరకు క్రమం తప్పకుండా నీటిని అందిస్తూ పాదులు సరిచేస్తున్నారు. దీంతో మొక్కలు చిగుర్లు తొడుగుతూ ఎదగడానికి తోడ్పడుతున్నాయి.

నిధుల మంజూరుపై హర్షం

దుబ్బాక: దుబ్బాక నగర పంచాయతీ పరిధిలోని లచ్చపేటకు డ్వాక్రా భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు, అంబేడ్కర్ భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు, ఎస్సీలకు 20 డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేసిన రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి చిత్రపటానికి బుధవారం మహిళా సంఘాల సభ్యులు క్షీరాభిషేకం చేశారు. గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీ తీసిన అనంతరం గ్రామ చావిడిలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే రామలింగారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ టీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు ధాత్రిక భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామానికి నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రామ హనుమాన్ దేవాలయం సమీపంలో నిర్మించతలపెట్టిన డ్వాక్రా భవనాన్ని కొంతమంది అడ్డుకున్నప్పటికీ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో మహిళలకు అనుకూలంగా స్థలంలోనే నిర్మించాలని నిర్ణయించామని, ఇది మహిళల విజయమన్నారు. గ్రామంలో మహిళలతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు పెద్ది నాగలక్ష్మి, కొండ లక్ష్మినర్సవ్వ, ఆర్పీలు తేలు సునీత, ఇస్తారి శ్యామల, డీలర్ కూరపాటి పద్మ ఉన్నారు.



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు



సీఎం, మంత్రి, ఎమ్మెల్యే ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

నిరంతర విద్యుత్ ఘనత కేసీఆర్‌దే



న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నర్సింహారెడ్డి

దుబ్బాకరూరల్: వ్యవసాయ రంగానికి నిరంతర ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని శ్రీచక్ర సేవాసమితి ట్రస్టు అధ్యక్షుడు, టీఆర్ఎస్ నాయకుడు కోమటిరెడ్డి వెంకట నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాకలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ట్రస్టు ఆధ్వర్యంలో న్యూఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెంకటనర్సింహారెడ్డి మాట్లాడుతూ మిషన్‌కాకతీయ పథకం ద్వారా ప్రతి చెరువు అభివృద్ధి చెందిందన్నారు. ప్రతి చెరువులో నీళ్ల నీటితో నిండి కళకళలాడుతున్నాయన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతర ఉచిత విద్యుత్ ఇవ్వడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం రైతులకు భారీగా నిధులను మంజూరు చేస్తుందన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచి నీళ్లు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో నిలిచి పోతాయన్నారు. సీఎం కేసీఆర్ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అనంతరం టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళిని శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కాల్వ నరేశ్, మోహన్‌రెడ్డి, ఇస్తారిగల్ల ఎల్లం, డీపీ రాములు, ముత్తి ఎల్లయ్య, బాబురాజు, శ్రీకాంత్, భిక్షపతి, ఏ.రాజు, రవి, గురవయ్య, మహేశ్, రాజు, నర్సింలు ఉన్నారు.

న్యూస్ బాక్స్

డీసీసీబీ చైర్మన్‌పై చర్య తీసుకోవాలి

తొగుట(దుబ్బాక): కొండపాక మండలం వెలికట్ట గ్రామానికి చెందిన దళిత యువకులు సంపత్ కుమీర్, శ్రీనివాస్‌ల పై డీసీసీబీ చైర్మన్ చిట్టిదేవేందర్‌రెడ్డి దాడిచేయడం దుర్మార్గమని సీపీఎం నాయకుడు చందా రాజు అన్నారు. మండల కేంద్రం తొగుటలో ఆయన మంగళవారం మాట్లాడుతూ తన అనుచరులతో దళిత యువకులపై దాడిచేయించడం హేయమైన చయ్య అన్నారు. డీసీసీబీ చైర్మన్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మార్కెట్‌లో బోరుబావి ప్రారంభం



దుబ్బాక టౌన్: పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద గల కూరగాయల మార్కెట్‌లో మంగళవారం కొత్తగా బోరు వేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ గుండవెల్లి ఎల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అమ్మన రవీందర్‌రెడ్డి, నగరపంచాయతీ కమిషనర్ గోల్కొండ నర్సయ్య బోరు బావి వేయడానికి కొబ్బరి కాయలను కొట్టి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సద్ది రాజిరెడ్డి, ఏఈ, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు



మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు 2018 న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ర్యాకం మల్లేశం, ఉపాధ్యాయులు అందె రాంచంద్రం, కృష్ణ, గౌతమి పాల్గొన్నారు.

Zone Guide

నేడు కూడవెల్లిలో వేలం

దుబ్బాక: మండలంలో రామేశ్వరంపల్లిలో కూడవెల్లి రామలింగేశ్వరస్వామి మాఘమాస జాతర ఈ నెల 11 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఆకుల శంకర్‌గౌడ్, సర్పంచ్ పూజారి నాగరాణి మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాఘమాస జాతరను పురస్కరించుకుని కొబ్బరి కాయలు, నూనె గురుగులు, పేలాలు, పట్నాల అమ్మకం, పులిహోర, లడ్డు ప్రసాదం, సైకిల్, వాహనాల స్టాండ్ పార్కింగ్ కోసం నేడు(బుధవారం) బహిరంగ వేలం వేస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల వారు బహిరంగ వేలానికి రూ, 5 వేల ధరావతును చెల్లించాలని సూచించారు.

నేడు కూరగాయల సంత

దుబ్బాకరూరల్: దుబ్బాక – మిరుదొడ్డి మండలాల సరిహద్దు గ్రామమైన భూంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ప్రతి బుధవారం కూరగాయల సంత నిర్వహిస్తారు. సంతకు మండలంలోని రైతులు, ప్రజలే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వారు వచ్చి కూరగాయల క్రయ విక్రయాలు చేస్తారు.

గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దుబ్బాకరూరల్:

ఒంటిపై కిరోసిన్ పోసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన దుబ్బాక పట్టణంలో జరిగింది. సంఘటనకు సంబంధించి కుటుంబీకులు తెలిపిన వివరాలిలా... ఆస నర్సింలు(35)డిసెంబర్ 31వ, తేదీన ఒంటిపై కిరోసిన్ పోసుకోవడంతో పరిస్థితి విషమించింది. దీంతో ఆయనను గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

ఇంటర్వ్యూ



అఖిల్‌హుస్సేన్
అంశం : వ్యవసాయం
ఏఈఓ
మిరుదొడ్డి(దుబ్బాక):

ప్రశ్న: వరిసాగులో జీవన ఎరువులు ఎన్ని ?

జవాబు: జీవన ఎరువుల్లో నీలి ఆకుపచ్చ నాచులు, అజొల్లా, అనబిన, అజోస్పైరిల్లం, అజటోబాక్టస్ లు ఉన్నాయి. ఇవి పంటకు కావాల్సిన పోషకాలు అందించడంలో తోడ్పడతాయి.

ప్రశ్న: జీవన ఎరువులను ఏవిధంగా వినియోగించుకోవాలి?

జవాబు: ఎకరం పొలంలో నాటు వేసిన అనంతరం ఆరు కిలోల జీవన ఎరువులకు 50 కిలోల సేంద్రియ ఎరువులతో కలిపి పొలమంతా చల్లుకోవాలి.

ప్రశ్న: జీవన ఎరువుల వల్ల రైతులకు కలిగే ప్రయోజనం?

జవాబు: ఒక పంట కాలంలో ఒక హెక్టారుకు 30 కిలోల నత్రజని సమకూరుతుంది. పంటల దిగుబడి పెరుగుతుంది. కలుపు మొక్కల నివారణకు దోహదం చేస్తుంది.

ప్రశ్న: ఎటువంటి ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలి?

జవాబు: రసాయన ఎరువుల మోతాదును తగ్గించి, సేంద్రియ, జీవన ఎరువులకు ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలి. రసాయన ఎరువుల మోతాదు ఎక్కువైతే భూసారం పూర్తిగా తగ్గిపోతుంది. ఫలితంగా పంటల దిగుబడి కూడా అదేస్థాయిలో తగ్గే ప్రమాదం ఉంది. అదే జీవన ఎరువులు, సేంద్రియ ఎరువుల వాడకాన్ని వినియోగిస్తే భూసారం పెరగడమే కాకుండా పంటల దిగుబడి సైతం రెట్టింపు అవుతుంది.

ప్రశ్న: జీవన ఎరువులపై రైతులకు అవగాహన ఏలా ఇస్తున్నారు?

జవాబు: క్షేత్ర స్థాయిలో రైతులకు జీవన ఎరువులపై అవగాహన కలిగించడానికి ప్రణాళికలు తయారు చేశాం. ప్రతి ఒక్క రైతుకు సాగు పద్ధతులపై శిక్షణ కార్యక్రమాలు చేపడుతారు.



గజ్వేల్‌రూరల్: ఇళ్ల మధ్య మురుగునీరు చేరి నడవడానికి సైతం వీలులేకుండా ఉంది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంవాల్సి వస్తోందని గజ్వేల్ పట్టణంలోని బీడీ కాలనీ వాసులు వాపోతున్నారు. మురుగు కాల్వ లు సరిగా లేక మురుగుంతా రోడ్డుపై పారుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాల్వలను నిర్మించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

జర జాగ్రత్తగా వెళ్లండి..!

- ప్రమాదకరంగా బావులు,మూలమలుపులు, గోతులు
- పట్టించుకోని అధికారులు
- ప్రమాదాల బారిన పడుతున్న జనం
- ప్రాణాలు పోతున్న పట్టించుకోరా?

ములుగు(గజ్వేల్): మండలంలో వ్యవసాయ పొలాల వద్ద ఉన్న పాడుబడ్డ బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. దీనికి తోడు రహదారులకు పక్కనే పొంచివున్న మృత్యుకుహరాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. వీటితో ఏ క్షణాన ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు, వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ములుగు మండలంలోని క్షీరసాగర్‌లో ఇళ్లకు అనుకుని ఉన్న పాడుబడ్డ బావితో ప్రమాదం పొంచి ఉంది. వర్షాకాలం వచ్చిందంటే చిన్న పిల్లలు బావిలో పడే ప్రమాదం ఉంది. అదేవిధంగా అలియాబాద్‌లో, లక్ష్మక్కపల్లి నుంచి నాగిరెడ్డిపల్లి వెళ్లే రోడ్డులో పాడుబడిన బావులు ప్రమాదకరంగా మారాయి. వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా మృత్యులోయలో పడే అవకాశముంది.



క్షీరసాగర్‌లో ప్రమాదకరంగా పాత బావి

భారీగోతితో ప్రమాదం.. తున్కిబొల్లారం నుంచి అచ్చాయిపల్లి వెళ్లే మార్గంలో నిరంతరం వాహనాల రద్దీతో కూడిన రోడ్డు పక్కనే బారీ గోయి ప్రమాకరంగా ఉంది. సరిగా రోడ్డు మలుపుతిరుగుతుండగానే ఇళ్లకు దగ్గరగా ఉన్న గొయ్యి మృత్యునిలయంగా ఉంది. ఏమాత్రం ఎమరపాటుగా ఉన్నా రెప్పపాటులో గోతిలోకి జారిపోయే ప్రమాదం ఉంది. ఇటీవల కాలంలో కొందరు ద్విచక్రవాహనదారులు గొతిలో పడి ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న పాడుపడిన బావులు, రోడ్డుపక్కన ఉన్న గోతులను త్వరగా పూడ్చాలి.

బావిని పూడ్చాలి..



ఊర్ల ఉన్న పాడుబడ్డ బావిని పూడ్చితే బాగుంటది. లేకుంటే బావితోని చిన్న పిల్లలకు, పెద్దోలకు ఎవరికైనా ప్రమాదమే. ఎన్నో నెలలసంది బావి గట్లనే ఉంది. ఇకనైనా జర ఆఫీసర్లు పట్టించు కోవాలి.

–తారక సురేశ్, ఎంపీటీసీ

అధికారుల దృష్టికి తీసుకుపోయా..



క్షీరసాగర్‌లోని ఇళ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న పాడుబడిన బావిని పూడ్చేందుకు అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న రెండు బావులను ఇప్పటికే ఉపాధిహామీ పథకం ద్వారా పూడ్చివేయడం జరిగింది. –పరమేశ్, అలియాబాద్

న్యూస్ బాక్స్

సీఎంను కలిసిన నగర పంచాయతీ చైర్మన్, వైస్‌చైర్మన్



గజ్వేల్: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ భాస్కర్ వెంట కౌన్సిలర్‌లు, నాయకులు ఉన్నారు.

సీఎంను కలిసిన దుంబాల..



గజ్వేల్: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గజ్వేల్–ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ వైస్‌చైర్మన్ దుంబాల అరుణాభూపాల్‌రెడ్డి సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంకు బొకే అందజేశారు. వైస్‌చైర్మన్ వెంట కౌన్సిలర్ సుభాష్‌చంద్రబోస్, టీఆర్ఎస్ నాయకులు నారాయణరెడ్డి ఉన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



గజ్వేల్‌రూరల్: పట్టణంలోని మండల వనరుల కేంద్రంలో నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఎంపీపీ చిన్న మల్లయ్య, ఎంఈఓ సునీత మంగళవారం పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా మహోత్సవం

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని మర్పడ్గలోని విజయ దుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం ఆర్ద్రా మహోత్సవం అత్యంత వైభవంగా సాగింది. ఈమహోత్సవం క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథ శర్మ ఆధ్వర్యంలో జరిగింది. ఉదయం 8 గంటలకు గణపతి పూజ, స్వస్తివచనంతో ఆర్ద్రా మహోత్సవం ప్రారంభమైంది. మల్లికార్జున స్వామికి మహాన్యాస పూర్వక పంచామృత అభిషేకం, విజయ దుర్గా మాతకు విశేశ పూజలు నిర్వహించారు. రుద్రహవనం, నవగ్రహా నక్షత్ర హవనం, దేవీ నవావరణ హోమాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవానికి సిద్దిపేట, హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్ పట్టణాలతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా క్షేత్రం నిర్వాహకులు హరినాథశర్మ మాట్లాడుతూ లోకకల్యాణం కోసం ప్రతీ నెల మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విజయదుర్గా సేవా సమితీ అధ్యక్షుడు మర్యాల రవీందర్, సభ్యులు పాల్గొన్నారు.



నవావరణ హోమం నిర్వహిస్తున్న బ్రాహ్మణులు



భారీగా తరలివచ్చిన భక్తులు

లోకల్ వాయిస్

చెత్త సేకరణ ప్రతిరోజు చేపట్టాలి



గజ్వేల్‌రూరల్: గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ పరిధిలోని పలు వీధుల్లో చెత్త సేకరణ సరిగ్గా జరక్కపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరణ కోసం ప్రతిరోజు రావడం లేదు. అధికారులు స్పందించి రోజు చెత్త సేకరణ చేసేలా చూడాలని కోరుతున్నారు.

–సాదక్‌పాష, గజ్వేల్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



మన గజ్వేల్

సాక్షి సిద్దిపేట

బుధవారం | జనవరి | 3 | 2018

వెండితెర



గజ్వేల్:MCA (సంతోష్) - 11.00,2.00,6.009.00

గజ్వేల్:హలో (యాదగిరి)-11.00,2.00,6.009.00

దుబ్బాక:హలో (శ్రీనివాస)-11.00,2.00,6.009.00

న్యూస్ బాక్స్

ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌గా శ్రీనివాస్ నియామకంపై హర్షం

గజ్వేల్‌రూరల్:

ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకంపై తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరి, దళిత సంఘాల నాయకులు గంట శంకర య్యలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత గౌరవం కల్పిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమించ డంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మంత్రి హరీశ్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రాములు, నర్సింలు, బాల్‌న ర్సయ్య, ఆంజనేయులు, స్వామి ఉన్నారు.

ఎన్‌ఎంసీ బిల్లు వద్దు



గజ్వేల్‌లో నిరసన తెలుపుతున్న వైద్యులు

గజ్వేల్:

మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం పార్ల మెంటులో ప్రవేశపెట్టబోతున్న నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్‌ఎంసీ) బిల్లుకు వ్యతిరే కంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐ ఎంఏ) పిలుపు మేరకు గజ్వేల్‌లో వైద్యులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళ వారం ఉదయం 6గంటల నుంచి సాయం త్రం 6గంటల వరకు ఆస్పత్రులను మూసివే శారు. ఈ సందర్భంగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నరేశ్‌బాబు, ఐఎంఏ గజ్వేల్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పెంటాచారి, డాక్టర్ లింగం మాట్లా డుతూ కొత్త బిల్లు వల్ల వృత్తిపై అవగాహన లేని వైద్యేతరులకు చోటు కల్పిస్తే వైద్యరంగ వృత్తికి భంగం వాటిల్లుతుందన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలల్లో 60శాతం ఫీజును పెంచుకునే అవకాశం కల్పించడం వల్ల ఈ విద్య మరింత భారమవుతుందన్నారు. వెంటనే ఎన్‌ఎంసీ నిర్ణయాన్ని విరమించు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు మల్లయ్య, వాసవాచారి, నాగము నెయ్య, రాజ్‌కుమార్, సాయినాథ్‌రెడ్డి, శ్రీధ ర్, సాయి మహేశ్, సురేశ్ పాల్గొన్నారు.

సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



జగదేవ్‌పూర్(గజ్వేల్): రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుండా రంగారెడ్డి అన్నారు. మంగ ళవారం జగదేవ్‌పూర్‌లోని టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలోని 24 గంటల కరెంట్ ఇవ్వడంపై సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల కోసం 24 గంటల కరెంట్ ఇవ్వడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జెడ్పీటీసీ రాంచంద్రం, ఎంపీపీ రేణుక, కరుణాకర్, మహేందర్, నాయకులు మధు సూదన్‌రెడ్డి, మల్లేశం, రాంచంద్రం, శ్రీనివాస్‌గౌడ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సును జీర్ణించుకోలేరా?

- నిరంతర విద్యుత్‌పై విమర్శలు సిగ్గుచేటు
- టీఆర్‌ఎస్వీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్



గజ్వేల్‌లో మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

గజ్వేల్: రైతు శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని టీఆర్‌ఎస్ ప్రభు త్వం నిరంతర విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టగా... ఇది జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని టీఆర్‌ఎస్వీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్ మండిపడ్డారు. మంగళవారం టీఆర్‌ఎస్ గజ్వేల్ మండలశాఖ అధ్యక్షుడు బెండ మధుతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాల తీరుపై మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సర ఫరాకు సంబంధించి రైతులు పడ్డ కష్టాలు అన్నిఇన్నీ కావని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి వందశాతం విజయం సాధించారని కొనియాడారు. విద్యుత్ సమస్యల పరిష్కారంతో రైతాంగంలో హర్షం వ్యక్తమవుతుండగా ఇది జీర్ణించుకోలేకే తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వాలే తప్ప దుష్ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో గజ్వేల్ మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యులు అహ్మద్, నాయకులు రమేశ్‌గౌడ్, పాండుగౌడ్ పాల్గొన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎంపిక కావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.

గొర్లకాపరులపై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

గజ్వేల్‌రూరల్: గొర్లకాపరులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని కుర్మసంఘం నాయ కులు డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్‌లో వారు మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండలం చిన్న కిష్టాపూర్ గ్రామానికి చెందిన గొర్ల కాపరులు సూర్య, సిద్దయ్య, యాదయ్య, అయిలయ్య రోజు మాదిరిగానే గొర్లను మేపడానికి తీసుకొని వెళ్లగా... వాటిలో కొన్ని గొర్రెలు అదే గ్రామానికి చెందిన చంద్రయ్య పత్తి చేనులో మేశాయని కట్టెతో గొర్రెకాపరులపై దాడికి పాల్పడగా.. విషయం తెలుసుకున్న గ్రామస్తులు గజ్వేల్ ప్రభు త్వాస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనలో గొర్ల కాపరులపై దాడికి పాల్పడిన చంద్రయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరెక్కడ జరగకుండా చూడా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో కుర్మ సంఘం నాయకులు బాల్‌చంద్రం, బీరయ్య, స్వామి, భూమయ్య, కన్న, కిష్టయ్య, బీరప్ప, మహంకాళి, నరేశ్, నాగయ్య ఉన్నారు.

కులాల పేరుతో చిచ్చు పెట్టొద్దు

కొండపాక (గజ్వేల్): డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేని కొందరు స్వార్థ రాజకీయ నాయకులు కులాల పేరుతో చిచ్చులు పెట్టాలని చూడడం సరికాదని మంగోల్ ఎంపీటీసీ ఎల్లు మౌనిక భర్త శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన కొండపాకలో ఇటీవల చోటు చేసుకున్న ఎస్సీ, బీసీ, ఓసీ కులాల మధ్యన ఏర్పడిన చిన్నపాటి తగాదా విషయన్ని ఈ రాద్దాతం చేయాల్సిన అవ సరం లేదన్నారు. జిల్లావ్యాప్తంగా ఎదుగుతున్న దేవేందర్‌రెడ్డిపై కక్షతో కులాల మధ్యకు తీసుకువస్తున్నారన్నారు.కొండపాకలో ఏర్పడిన కులాల తగాదాలో దేవేందర్‌రెడ్డి ప్రమేయం లేకున్నా ఉన్నట్లుగా చిత్రీకరించడం తగదన్నారు.

‘పది’లో వందశాతం ఫలితాలే లక్ష్యం

గజ్వేల్‌రూరల్:ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో వందశాతం ఫలితాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అహ్మదీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు కరీమొద్దీన్ అన్నారు. 10వ తరగతి ప్రత్యేక తరగతు లలో భాగంగా మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు కలెక్టర్ నిధుల నుంచి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాయంత్రం సమయంలో అందిస్తున్న స్నాక్స్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కరీమొద్దీన్ మాట్లాడుతూ నేటి నుంచి 50 రోజుల పాటు విద్యార్థులకు సాయంత్రం సమయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్నాక్స్‌అందిస్తున్నట్లు తెలిపారు.

క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి

కొండపాక (గజ్వేల్):విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడాస్ఫూర్తిని వెలికి తీసేందుకు వ్యాయామ (పీఈటీ) ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మర్పడ్గ హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయులు 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అనేక రకాల క్రీడా నైపుణ్యాలు ఉంటాయన్నారు. వీటిని వెలికితీస్తూ పాఠశాలలకు మంచి గుర్తింపు వచ్చే విధంగా పీఈటీలు పనిచేయాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పీఈటీలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. మర్పడ్గ హైస్కూల్లో పనిచేస్తున్న పీఈటీ సతీశ్ విద్యార్థులను యోగాభ్యాసనాలపై ఆసక్తి కలిగేలా అవగాహన కల్పిస్తూ పనిచేయడం గొప్ప విషయమన్నారు. దీంతో విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన యోగాసనాల పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పీఈటీ అధ్యక్షుడు తోట సతీశ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మురళి, పీడీ పద్మ, పీఈటీ కరుణ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

గజ్వేల్‌రూరల్: మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డీబీఎఫ్(దళిత బహుజన ఫ్రంట్) రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరిలు అన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు రాజు, సతీశ్, తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ సంఘం నాయకులు సుధాకర్, స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.ఆమె జయంతిని పురస్కరించుకొని జనవరి 3ను ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు.

ఇంటర్వ్యూ



గణేశ్

అంశం : వరినారు

ఏఈఓ



గజ్వేల్:

సాక్షి:యాసంగిలో ఎలాంటి రకం వరి వంగడాలను సాగుచేసుకోవాలి ?

జవాబు : ప్రస్తుత యాసంగిలో కూనారం సన్నాలు(కేఎస్ఎం 118), తెలంగాణ, బతుకమ్మ, 10101 రకాలను వేస్తే అకాల వర్షాలు, రాళ్ల వానలకు కొంతమేర తట్టుకునే శక్తి ఉంటుంది.

సాక్షి:వరినారు సంరక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టాలి ?

జవాబు : వరినారు చలికి తట్టుకోవడం కోసం 5రోజులకు ఒకసారి జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి 2గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలి. 19:19:19 లేదా 15:15:15(నత్రజని, భాస్వరం, పొటాష్) అనే మందులను లీటరు నీటికి 2గ్రాముల చొప్పున పిచికారి చేస్తే వరినారు చలికి తట్టుకోవడంతో పాటు సరైన పోషకాలు అందించడం వల్ల బాగా ఎదుగుతుంది.

సాక్షి:వరినారుకు కుళ్లు తెగులు సోకకుండా ఏయే మందులు పిచికారి చేయాలి ?

జవాబు :వరినారుకు కుళ్లు వస్తే మ్యాంకోజెఫ్ మరియు కార్బెండిజమ్ లేదా కాపరాక్సిక్లోరైడ్ మందును 1.5గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే వరి నారు కుళ్లు తెగులు తగ్గడంతో పాటు మచ్చలు పోతాయి.

సాక్షి:చలి నుంచి వరినారును ఎలా కాపాడుకోవచ్చు ?

జవాబు :టార్పాలిన్ కవర్లు కానీ, కాటన్ చీరలు కానీ వరి నారుపై 4 మూలల్లో కర్రలకు రాత్రి సమయంలో కట్టి, ఉదయం సమయంలో ఎండ వచ్చిన తర్వాత తీస్తే వరినారు కొంతమేర చలికి తట్టుకునే అవకాశముంది. అదే విధంగా నారుమడిలో ఉన్న చల్లని నీటిని తొలగించి మరోసారి బోరు నుంచి వచ్చే నీటిని అందించాలి. ఈ విధంగా చేస్తే వరినారును కాపాడుకోవచ్చు.

హెచ్చరిక బోర్డులేవి?



హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ నుంచి నాగారం వెళ్లే రోడ్డులో ఫౌల్ట్రీ ఫాం వద్ద మూల మలుపు ప్రమాదకరంగా మారింది. గతంలో విద్యుత్ ఉద్యోగి ఇక్కడ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. అధికారులు స్పందించి మూల మలుపు వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9490977500

పశువైద్యంపై పట్టింపేది?

- పశువైద్యశాలల్లో సిబ్బంది కొరత
- వైద్య పరీక్షలకు వసతులు కరువు
- చుట్టపుచూపుగా వచ్చిపోతున్న డాక్టర్లు
- ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్న రైతులు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని పశువైద్యశాలలను పట్టించుకునే వారు లేక పడావు పడుతున్నాయి. వైద్యులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో తెలియక రైతులు ప్రైవేటు బాట పడుతున్నారు. నూతనంగా ఏర్పాటైన అక్కన్నపేట మండలంలోని రామవరంలో మాత్రమే పశువైద్యశాల ఉంది. మండలంలోని 19 గ్రామాల్లోని పశువులకు, మూగజీవాలకు ఇక్కడి నుంచే వైద్యం అందిచాల్సిన ఉంది. కానీ ఆస్పత్రుల్లో వసతులు సరిగా లేక సిబ్బంది ఉండడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కనీసం కరెంట్, తాగునీరు సౌకర్యాలు కూడా లేవు. దీనికి తోడు స్వీపర్, అంటేండర్, కంపౌండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రైతులు పశువులను తీసుకోని ఈ దవాఖానకు వస్తే ఎప్పుడు మూసిన తలుపులే దర్శనమిస్తాయి. మండలంలోని మల్లంపల్లి, గోవర్ధనగిరి, గౌరవెల్లి సబ్‌సెంటర్లలో కూడా వైద్యులు అందుబాటులో ఉండడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. సిబ్బంది వారానికి ఒక సారి అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పశు వైద్యశాలల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.



మూసి ఉన్న రామవరం పశువైద్యశాల

వైద్యులు అందుబాటులో ఉండడం లేదు..



పశు వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. పశువులకు ఏ చిన్న రోగం వచ్చినా ప్రైవేటు వైద్యులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. మా ఊరిలో ఇంటికో పాడి పశువు ఉంది. కానీ వాటికి వైద్య సేవలు అందుబాటులో లేవు.

–రాంరెడ్డి,కట్కూర్

సిబ్బంది కొరత ఉంది..



మండలంలోని పశు వైద్యశాల, సబ్ సెంటర్లలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. కంపౌండర్, ఆఫీస్ సబార్డినేట్‌లు లేరు. మండలంలోని ఉన్న కొన్ని పశువైద్యశాలలకు ప్రహరీలు లేవు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

–డాక్టర్.విజయ్‌బార్గవ్,రామవరం

న్యూస్ బాక్స్

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందిస్తున్న వైస్ ఎంపీపీ రాంగోపాల్‌రావు

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని గాంధీనగర్‌లో పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. అంతకు ముందు సాధారణ గ్రామ సభ నిర్వహించారు. పంచాయతీ ఆదాయ వ్యయాలపై చర్చించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాదారపు రాంగోపాల్‌రావు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అందరి సహకారంతో వందశాతం మరుగు దొడ్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. అందరూ మరుగు దొడ్లను వినియోగస్తూ వంద శాతం పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంగొని వసంతశ్రీనివాస్, ఉపసర్పంచ్ గద్ద సంధ్య, పంచాయతీ కార్యదర్శి వేణు, వార్డు సభ్యులు రవీందర్, సంపత్, స్వప్న, హెచ్ఎం స్వరూప,లక్ష్మి, దేవేందర్ పాల్గొన్నారు.

100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

కోహెడ(హుస్నాబాద్): మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయించాలని ఎంఈఓ సత్యనారాయణరెడ్డి సూచించారు. మంగళవారం మండల విద్యవనరుల కేంద్రంలో పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. డీ, సీ గ్రేడ్ కలిగిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. అనంతరం తెలుగు మహాసభలలో విద్యాశాఖ తయారు చేసిన మన తెలుగు వైభవం పరిచయ దీపికను ఆవిష్కరించారు.

మరో30 ఏళ్లు అధికారం మాదే

- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- టీఆర్ఎస్‌లో చేరిన పలు పార్టీల నేతలు

మద్దూరు(హుస్నాబాద్): మరో 30 ఏళ్లు రాష్ట్రంలో టీఆర్ఎస్‌దే అధికారమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. లద్నూర్, మద్దూరు, బెక్కల్‌లో స్మశాన వాటిక నిర్మాణానికి, వంగపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మంద్దూరులో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చంద్రయ్య, వివిధ పార్టీల నేతలు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గల ప్రజల కోసం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నేతలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. రైతులకు 24 గంటల కరెంటు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇది చూసి ఉనికి కోల్పోతామన్న భయంతోనే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని విమర్శించారు. ప్రతి పక్షాలకు మరో 30 ఏళ్లు విశ్రంతి తప్పదన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొమురవెల్లి ఆలయ కమిటీ చైర్మన్ బద్దిపడిగ కృష్ణరెడ్డి, ఎంపీపీ మంద మాధవి యాదగిరి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, మేక సంతోశ్ అందె భూపతి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నేతలు



శ్మశాన వాటిక నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

లోకల్ వాయిస్

తండాల్లో సీసీ రోడ్లు నిర్మించాలి..



అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని పలు గిరిజన తండాల్లో సీసీ రోడ్లు లేక ప్రజలు నరకయాతన పడుతున్నారు. చిన్న పాటి వర్షాలకే బజార్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. ప్రభుత్వాలు, మారుతున్నా, పాలకులు మారుతున్నా మమ్ముల్ని ఎవరూ పట్టించుకుంటలేరు. తండాలపై పాలకులు, అధికారులు చిన్నచూపు చూడడం సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు, అధికారులు స్పందించి మండలంలోని తండాల్లో సీసీ రోడ్లు నిర్మించాలి. లేక పోతే గిరిజన సంఘం తరపున ఆందోళనలు చేపడతాం.

శ్రీనివాస్‌నాయక్,గిరిజన సంఘం మండలాధ్యక్షుడు,

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
హలో!
(ముల్కనూర్)
అన్నపూర్ణ టాకీస్:
ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి)



మొక్కలు పోయి గుంతలు మిగిలాయి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని రామవరం పశువైద్యశాల ఆవరణలో చేపట్టిన హరితహారం దుస్థితి ఇది. సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో నాటిన మొక్కలన్నీ చనిపోయి ఇలా గుంతలే మిగిలాయి.

Zone Guide

నేడు విద్యుత్ వినియోగదారులతో సమావేశం

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమావేశం నిర్వహించనున్నట్లు ఏడీ గోపాల్‌రెడ్డి తెలిపారు. వినియోగదారులు సమావేశంలో పాల్గొని తమ సమస్యలను వివరించాలని సూచించారు.

శత రుద్రాభిషేకం

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని సిద్ధేశ్వర ఆలయంలో మంగళవారం మహాన్యాస శతరుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఆరుద్ర నక్షత్రం నాడు ప్రతినెల ఆలయంలో శతరుద్రాభిషేకం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో అర్చకుడు లక్ష్మణ స్వామి, ఆలయ కమిటీ చైర్మన్ మర్యాల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, ఎండీ హస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నిర్వాసితుల కృతజ్ఞతలు

అక్కన్నపేట(హుస్నాబాద్): గౌరవల్లి నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ద్వారా పరిహారం అందిస్తామన్న ఎమ్మెల్యే ప్రకటనపై నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పలువురు నిర్వాసితులు మాట్లాడుతూ..బావులకు, కట్టడాలకు అదనంగా పరిహారం చెల్లిస్తామన్న ఎమ్మెల్యే ప్రకటనను స్వాగతించారు. కార్యక్రమంలో గుర్రం రాజిరెడ్డి, మామిడి రమేశ్‌రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, బద్దం రాజిరెడ్డి, బోయిని భాస్కర్‌రెడ్డి, బద్దం శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఎన్నిక

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని మీర్జాపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా వేల్పుల మొగిలి ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షుడిగా పొన్నాల స్వామి, ప్రధాన కార్యదర్శిగా బోయిని లింగయ్య ఎన్నికయ్యారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో వేల్పుల సంపత్, దేవయ్య, మొండయ్య, సమ్మయ్య, అంకూస్, శ్రీహరి ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండల నయాబ్(డిప్యూటీ)తహసీల్దార్‌గా టీ. శివయ్య, సీనియర్ అసిస్టెంట్‌గా జీ.శ్రీధర్, వీఆర్వోగా కుమారస్వామి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

అయుత దీక్షకు తరలండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

హుస్నాబాద్‌రూరల్: ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో ఈ నెల 7న గజ్వేల్‌లో తలపెట్టిన అయుత ధర్మదీక్షకు ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అయుత ధర్మదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. నూతన పెన్షన్ విధానంతో 1,22,576 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రభుత్వం ఆర్థిక దోపిడీ చేస్తుందని మండిపడ్డారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని ఏకైక లక్ష్యంతో చేపట్టే దీక్షకు ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొత్త అశోక్‌రెడ్డి, నాగరాజు, ఖయ్యూం, సుమన్, ఏఎస్ఓ శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల పరామర్శ



పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోహెడరూరల్(హుస్నాబాద్): మండలంలోని పరివేదకు చెందిన కాంగ్రెస్ నాయకులు రెవోజు చక్రపాణి, రాజమల్లును మాజీ ఎమ్మెల్యే ఆల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, రాష్ట్ర హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి బుధవారం పరామర్శించారు. వారి తల్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కర్ర రవిందర్, ఆవుల మహేందర్, వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి, ఎల్లవ్వ, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

అపర భగీరథుడు 'కొమ్మూరి'



కస్తూర్బా గాంధీ పాఠశాలలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మద్దూరు(హుస్నాబాద్): జనగామ, చేర్యాల ప్రాంత ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అపర భగీరథుడని పీఏసీఎస్ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి కొనియడారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో మంగళవారం కొమ్మూరి యువసేన మండలాధ్యక్షుడు చిగుళ్ల రాములు ఆధ్వర్యంలో చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కామిడి జీవన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ ప్రాంతంలో ప్రస్తుతం నీరు అందిస్తున్న రిజర్వాయర్లకు సొంత ఖర్చులతో సర్వే చేయించిన గొప్ప నాయకుడు ప్రతాప్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో మల్లేశం, నర్సింహులు, రాంరెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



కొత్త అశోక్‌రెడ్డి
అంశం : పంచాయతీల అభివృద్ధి
ఎంపీడీఓ, హుస్నాబాద్

అక్కన్నపేట(హుస్నాబాద్):

ప్రశ్న: మండలంలో మొత్తం ఎన్ని పంచాయతీలు ఉన్నాయి? ఎంత మంది కార్యదర్శులు ఉన్నారు?

జవాబు: మొత్తం 31 పంచాయతీలు ఉన్నాయి. అయితే వీటికి కేవలం 8 మంది మాత్రమే కార్యదర్శులు ఉన్నారు.

ప్రశ్న: కార్యదర్శుల కొరతతో అభివృద్ధి ఎలా సాధ్యం?

జవాబు: కార్యదర్శుల కొరత విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రస్తుతం ఒక్కో కార్యదర్శికి మూడు, నాలుగు పంచాయతీలు అప్పగించి సర్పంచ్‌ల సహకారంతో ముందుకు సాగుతున్నాం.

ప్రశ్న: ఎస్సీ,ఎస్టీలకు బ్యాంకు రుణాలు మంజూరయ్యాయా?

జవాబు: ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీలకు రుణాలు సబ్సిడీపై మంజూరయ్యాయి. అయితే ఆయా బ్యాంకుల పరిధిలో గ్రౌండింగ్ కాలేదు. త్వరలో అయ్యేలా చూస్తాం.

ప్రశ్న: మండలంలో 500కు పైగా జనాభా ఉన్న తండాలు పంచాయితీలుగా ఎన్ని మారనున్నాయి....?

జవాబు: ఆయా తండాలు, అనుబంధ గ్రామాల జనాభాను ఉన్నతాధికారులకు పంపించాం. 8 గ్రామాలు పంచాయతీలుగా మారడానికి అవకాశం ఉంది.

ప్రశ్న: కొన్ని గ్రామాల్లో తాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధ్య సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు?

జవాబు: ఇటీవల పంచాయతీలకు వచ్చిన 14వ ఆర్థిక సంఘం నిధులతో సమస్యలను పరిష్కరిస్తాం.

ప్రశ్న: పంచాయితీల నిధులతో కరెంటు బిల్లులే చెల్లిస్తే పనులు చేయడం ఎలా?

జవాబు: ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయితీకి వచ్చిన 30 శాతం నిధులు కరెంటు బిల్లులు కట్టాలని ఆదేశాలు ఉన్నాయి. ఈ విషయం సర్పంచులకు చెప్పి బిల్లు కట్టిస్తున్నాం.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ సత్యనారాయణరెడ్డి

కోహెడ(హుస్నాబాద్): పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం రుపొందించిన 2018 సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ సత్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం రద్దు కోసం ఈ నెల 7న గజ్వేల్‌లో చేపట్టిన అయుత ధర్మదీక్షకు పీఆర్టీయూ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, రాములు, అరుణ, సుధాకర్‌రెడ్డి, దర్శనాల నారాయణ, జాలిగం బాబు, రవిందర్, రామనోహర్, భాగ్య, రాజిరెడ్డి, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.